ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★★
Regd A-394

# ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు.

ఆంధ్రభూమి చందా రేట్లు

| | పోస్టుద్వారా | స్థానికంగా |
|---|---|---|
| సంవత్సరానికి | రు. 28-00 | రు. 28-00 |
| అర్ధ సంవత్సరానికి | రు. 15-00 | రు. 12-00 |
| మూడు నెలలకు | రు. 8-00 | రు. 6-25 |
| నెలకు | రు 2-85 | రు 2-25 |

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| క్లాసిఫైడ్ 99 అం॥ వరకు | | |
| కంటాక్టు | కాలం అం. 15 | 4-00 |
| (100 అం. 12 నెలలు | ,, | 3-00 |
| కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు | ,, | 6-00 |
| కంపెనీ అధ్యక్షోపన్యాసాలు | ,, | 4-00 |

సంపుటి: 1 సంచిక: 167 :: సికిందరాబాద్, 20-3-1961 సోమవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

# భారత్, పాకిస్తాన్ వివాద పరిష్కారానికి అమెరికా మధ్యవర్తిత్వం

## ఉభయ దేశాలు కోరితే కెన్నడీ ప్రభుత్వం సమ్మతించగలదని శ్రీ హారిమన్ ప్రకటన

### బడుగుదేశాల సహాయానికి పన్నెండు రాజ్యాలతో సంఘం ఏర్పడనున్నట్లు వెల్లడి

కరాచి, మార్చి 19

ఉభయ పక్షాల వారు కోరితయితే భారత్ పాకిస్తానుల మధ్య వున్న వివిధ వివాదాంశాలను, మధ్యవర్తిగా వుండి పరిష్కరించటానికి అమెరికా సుముఖంగా వున్నదని అమెరికా అధ్యక్షుని ప్రత్యేక ప్రతినిధి అవిరెల్ హారిమన్ నేడిక్కడ అన్నారు.

నదీ జలాల వివాదాన్ని రాజీగా పరిష్కరించుకో గల్గుటకు, ఉభయ దేశాల మధ్య రాజకీయ సహకారానికి ప్రోత్సాహకారి యంటూ, రెండు దేశాల మధ్య సహకార చింతనం అధికతరం కావాలనే ఆశ భావాన్ని శ్రీ హారిమన్ ప్రకటించారు.

అభివృద్ధి పొందుతూన్న దేశాలకు సహాయం చేసేందుకు 12 రాజ్యాలు ఒక సంఘంగా త్వరలో ఏర్పడనున్నట్లు హారిమన్ వెల్లడించారు.

ఈ దేశాలకు ఆర్థిక సహాయం చేసేందుకు వీలుగా పశ్చిమ జర్మనీ, ఇటలీ దేశాలు తమ తమ బడ్జెట్లలో కేటాయింపులు చేసినట్లు గూడా హారిమన్ వెల్లడించారు

అవిరెల్ హారిమన్ ఢిల్లీ నుంచి యీ మధ్యనే ఇక్కడకు వచ్చారు. కామన్వెల్తు ప్రధానుల సమావేశం నుంచి నేడే తిరిగి రానున్న పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో చర్చలు జరిపేందుకు శ్రీ హారిమన్ యిక్కడకు వచ్చారు. సోమవారం వీరుభయులు ఇక్కడ నుంచి రావల్పిండి వెళ్తారు అక్కడ నుంచి మంగళవారం హారిమన్ తిరిగి న్యూఢిల్లీ వెళ్తారు. కెన్నెడి నుంచి అయూబ్‌ఖాన్‌కు ఒక ప్రత్యేక లేఖను తెచ్చినట్లున్ను పాకిస్తాన్ అధ్యక్షునికి అమెరికా విధానాలను, అవి రూపొందినంత వరకు తాను వివరించనున్నట్లు హారిమన్ పత్రికల వారితో అన్నారు.

అమెరికా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు ప్రాసిన జాబు, తాను వాషింగ్టన్ విడచి బయలుదేరిన పిమ్మట కరాచీలోని అమెరికన్ రాయబార కార్యాలయానికి పంపారని, ఆ జాబును తాను స్వయంగా అయూబ్‌ఖాన్‌కు యివ్వనున్నట్లు హారిమన్ పత్రికా విలేఖరులకు తెల్పారు.

హారిమన్, అయూబ్‌ఖాన్‌ల మధ్య ప్రధాన రాజకీయ సంభాషణలు రావల్పిండిలోనే జరుగుతాయి.

### అమెరికా రాయబారి పదవీ విరమణ

మద్రాస్, మార్చి 19

ఇండియాలో అమెరికా రాయబారి గత నాల్గు సంవత్సరాలుగా పని చేస్తున్న ఎల్స్‌వర్త్ బంకర్, ఆయన పదవీకాలం మార్చి 23న పదవీవిరమణ చేసి స్వదేశానికి తిరిగి వెళ్ళుతున్నారు.

శ్రీ బంకర్ వాలుగు సంవత్సరాలు రాయబారిగా ఉన్నారు.

ప్రపంచంలో మహత్తర ప్రజాస్వామిక దేశాలైన ఇండియా అమెరికాల మధ్యల మైత్రిని నిజంగా కాపాడి వృద్ధిచేశానని ఆయన సంతృప్తిచెందగలరు.

1951 నుంచి నేటివరకు ఇండియాకు అమెరికా మొత్తం 876 కోట్ల 60 లక్షల డాలర్లు (1792 కోట్లరూపాయలు) సాయంచేసింది, శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ రాయబారిగా వచ్చిన తరువాతనే దీనిలో సగంపైగా సహాయం లభించింది ఇది ఆయన కృషి ఫలితంగా లభించి నట్టువంటిదిగానే భావించవచ్చు ఆర్థికమంత్రి పదవికి రాజీనామా చేసి ఆయన స్వదేశానికి తిరిగి వెళ్ళుతున్నారు.

### నూతన రాయబారి జాన్ కెన్నెత్ గాల్‌బ్రేత్

ప్రఖ్యాతఆర్థిక శాస్త్రవేత్త, హార్వర్డు యూనివర్సిటి ఆర్థికశాస్త్ర బాధ్యుడు అయిన ప్రొఫెసర్ జాన్ కెనెత్ గాల్‌బ్రేత్‌ని ఇండియాలో అమెరికా రాయబారిగా నియమించగోరుతున్నట్లు ప్రెసిడెంటు కెన్నెడి గత బుధవారం వారు వెలడించారు.

అది ఎఫ్లుయెంట్ సొసైటి వంటి అనేక ఆర్థిక శాస్త్ర ప్రామాణిక గ్రంథాలు రచించిన ప్రొఫెసర్ గాల్‌బ్రేత్‌కి దక్షిణాసియా దేశాల ఆర్థికాభివృద్ధి ముఖ్యంగా ఇండియా ఆర్థికాభివృద్ధి పట్ల చాల కాలంగా గొప్ప ఆసక్తి ఉన్నది న్యూఢిల్లీలో అమెరికా రాయబారిగా ఆయన నియుక్తులు కావచ్చునన్న వార్తలు ఇటీవల తరచు వెలువడుతూ వచ్చినవి 1

### చైనాకు సమితి సభ్యత్వం అమెరికా వైఖరిలో మార్పులేదు

వాషింగ్టన్, మార్చి 19

చైనాకు ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం యివ్వాలనే మా వైఖరి అమెరికా ప్రాతిపదికలం యథాతథంగానే ఉన్నదని, యీ విషయంలో అమెరికా వైఖరిలో మార్పు ఏమీలేదని విదేశాంగ శాఖ నేడు ప్రకటనలో స్పష్టపరిచింది

కమ్యూనిస్టు, కుమింటాంగ్ చైనాలు రెంటికి సమితిలో సభ్యత్వావకాశం కల్గించే సమస్య పరిష్కారాన్ని అమెరికా ప్రభుత్వం సిద్ధపడుతున్నదనే వదంతి వార్తలను ఆ ప్రకటనలో ఖండించారు.

### ప్రభుత్వ ప్రకటనల విషయంలో విచక్షణ

#### పత్రికా సంపాదకుల సంఘం నిరసన

న్యూఢిల్లీ, మార్చి 19

అఖిల భారత పత్రికా సంపాదకుల సంఘం ప్రధాన కార్యదర్శిగా శ్రీ గజవీరసింగ్ కోఠారికారిగా శ్రీ కె. బి. దత్తాగారలు ఎన్నికయ్యారు నేడు ఈ ఎన్నిక జరిగిన స్థాయీ సంఘ సమావేశానికి శ్రీ సి. కె. భట్టాచార్య (జనసేవక్) అధ్యక్షత వహించారు

పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు యివ్వడంలో చూపబడుతున్న విచక్షణను గురించి పరిశీలనలు జరిపేందుకు, ప్రెస్ స్వాతంత్ర్య, స్వరూపాలు తెలుసుకొనేందుకు సభ్యత్వ పత్రికలకు ఒక ప్రశ్నావళిని గూడా జారీ చేయటానికి స్థాయీ సంఘం నిర్ణయించింది

న పత్రికా రంగపు స్థాయీసంఘం పరిశీలించి, వ్యాపార సంస్థలిచే ప్రభుత్వ ప్రకటనలు పత్రికలకు యివ్వాలని, విచక్షణ చూపటం తగదని పత్రికా సంపాదకులు స్థాయీ సంఘం నేడు తీర్మానించింది.

ప్రభుత్వ ప్రకటనల విషయంలో చూపబడుతున్న విచక్షణను గురించి పరిశీలనలు జరిపేందుకు, ప్రెస్ స్వాతంత్ర్య, స్వరూపాలు తెలుసుకొనేందుకు సభ్యత్వ పత్రికలకు ఒక ప్రశ్నావళిని గూడా జారీ చేయటానికి స్థాయీ సంఘం నిర్ణయించింది

### నిరాయుధీకరణ సమస్యపై అమెరికా నూతన విధానం

#### తన సలహాదార్లతో అధ్యక్షుడు కెన్నెడీ చర్చ

వాషింగ్టన్, మార్చి 19

నిరాయుధీకరణ సమస్యపై సమగ్రమైన పరిశీలన జరిపి తన ప్రభుత్వ నూతన విధానాన్ని రూపొందించ డానికి గాను అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ తన సలహాదార్లతోను సమితిలోని అమెరికా రాయబారి స్టీవెన్సన్ తోనూ నిన్న చర్చలు జరిపారు

నిరాయుధీకరణ సమస్యపై సమగ్రమైన నూతన విధానాన్ని రూపొందించి అమెరికా మిత్ర రాజ్యాలకు, ఆ పైని రష్యాకు సమర్పించడమే ఈ చర్చల లక్ష్యమని తెలుస్తున్నది నేటి ఉదయం అమెరికా, రష్యా విదేశాంగ మంత్రులు సమావేశం కావడానికి ముందుగానే కెన్నెడి ఈ సమాలోచనలు జరిపారు

### లావోస్ కల్లోలం

#### రష్యాకు అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్ మార్చి 19

విదేశ సహాయంతో లావోస్‌లోని పాథెట్ లావోస్ దళాలు బలపడి లావోస్‌ను స్వాధీనం చేసుకొనడాన్ని తాము సహించజాలమని అమెరికా అధ్యక్షుడు కెనెడి రష్యాను తీవ్రంగా హెచ్చరించినట్టు తెలుస్తున్నది.

నిన్న అమెరికా విదేశాంగమంత్రి దీన్‌రస్క్ నిన్న రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికోతో జరిపిన చర్చలలో ఈ హెచ్చరికను అందజేశారని తెలుస్తున్నది వీరిదరిమధ్య 5 గంటలపాటు జరిగిన చర్చలలో 3 గంటలు లావోస్ పరిస్థితి పై చర్చకే వినియోగించబడ్డటు తెలుస్తున్నది. బెర్లిన్, కాంగో, నిరాయుధీకరణ సమస్యలు కూడా వీరి చర్చలలో ప్రస్తావించబడ్డాయి

గ్రోమికోతో జరిపిన చర్చలను బట్టి లావోస్‌లో పాథెట్ లావోస్ దళాలు బలపడడానికి అవసరమైన వ్యవధిని సాధించే లక్ష్యంతో రష్యా పరిష్కారధోరణిలో ప్రతిష్టంభన కన్పిస్తున్నదన్న అభిప్రాయం అమెరికా విదేశాంగా మంత్రి డీన్‌రస్క్‌కు కలిగినదని తెలుస్తున్నది.

### రాజకీయ నాయకుల అవినీతి

#### శ్రీ తెన్నేటి నిరసన

ఏలూరు, మార్చి 19

దేశంలో ఎక్కడ చూచినా లంచగొండి తనం మితిమీరిపోయిందని, పక్షపాతం పేరుకు పోయిందని, అందుకే రాజకీయ వేత్తలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారని ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇటీవల స్థానిక రోటరీక్లబ్‌లో ప్రసంగిస్తూ అన్నారు

దేశంలో సైనిక పాలన వచ్చేందుకు అవకాశం ఉన్నదా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రజల్లో విశేష పలుకుబడి గలిగిన శ్రీ నెహ్రూ ఉన్నంతవరకు అలాంటి ప్రమాదం రాదని శ్రీ విశ్వనాథం అన్నారు

వచ్చే ఎన్నికల్లో ప్రజాపార్టీ ఇతర పార్టీలతో పొత్తు కలుపుకుంటుందా అన్న మరో ప్రశ్నకు సమాధానంగా ముందు జరుగబోయే రాజకీయ పరిణామాలను గురించి ఇప్పుడే ఊహించటం సాధ్యం కాదని ఆయన అన్నారు

### లావోస్ కమ్యూనిస్టు దేశంగా మారనీయను

#### సౌవన్నఫౌమా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19

లావోస్ కమ్యూనిస్టు దేశంగా గాని, కమ్యూనిస్టు ఉపగ్రహ రాజ్యంగాగాని మారటానికి తాను అంగీకరించననీ, అలాంటి పరిణామం సంభవించకుండా కడదాకా చూడగలననీ శ్రీ సౌవన్నఫౌమా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

95 నిముషాలపాటు పత్రికా విలేఖరులతో గోష్ఠి జరిపిన పిమ్మట ప్రశ్నలకు జవాబు చెబుతూ, రష్యా, గాని, చైనాగాని, ఉత్తరవియత్నాం గాని లావోస్‌ను తమ ఉపగ్రహ రాజ్యంగా చేసుకోవాలని కోరుతున్నట్లు తాను భావించటం లేదని గూడా వారు తెల్పారు

ఉత్తర వియత్నాం, చైనా ప్రభుత్వాలు శాంతిని ఆకాంక్షిస్తున్నాయనీ, తమ తమ దేశాలలో తమ తమ ప్రభుత్వాలను నిరవరమకోవటమే ఆయా దేశనాయకుల వెదుర్కొంటున్న సమస్యయనీ 1956 లో అ[illegible] ప్రాయం కలిగినట్లు శ్రీ సౌవన్నఫౌమా తెలియపరిచారు కానీ తర్వాత 1959లో సైనిక కక్షణ యివ్వబానికంటూ అమెరికా జోక్యం కల్గించుకోవటంతో రష్యా, ఉత్తర వియత్నాంల జోక్యం ప్రారంభమైందనీ ఐతే ఆ దేశాల జోక్యం ప్రత్యక్ష సైనిక జోక్యం రూపంలో గాక అయుధాలు సరఫరా రూపంలోనే ఉన్నదని వారు వివరించారు

లావోస్ తాయిలాండ్ దేశాలకు సమీప సరిహద్దుగావున్న మెకాంగ్ నది తీరానికి లావోస్ విప్లవ దళాలు చేరటయితే, అది కోరియా ఫక్కినం గ్రామానికి దారితీసి ప్రమాదంవున్నదని వియంతైన్‌లోని భారతీయ నాయకవర్గాలలో భయపడుతున్నారు తాయిలాండ్ సీటో (ఆగ్నే) యాసియా కూటమిలో సభ్యత్వ రాజ్యము సీటో రాజ్యాలకు అమెరికా సైనికసహాయం ఉంటుంది

### చైనాదురాక్రమణ మాజీ సైనికుల ఖండన

మధుర, మార్చి 19

మాజీ సైనికులంతా దేశరక్షణకు సమరానికి సమరతతో తయారుగా ఉన్నారనీ [illegible] కరియప్ప దక్షిణ భారత సైనికుల మహాసభను ప్రారంభించటంతో [illegible] చారు

గ్రామీణ ప్రాంతాలలో కొనసాగుతున్న వివిధ పథకాలలో వీరంతా బృందాలలో పాలొనాలనీ, తమ సంఘాలద్వారా యీ బృందాలను పంపాలని శ్రీ కరియప్ప వారికి సలహా ఇచ్చారు

ప్రభుత్వం మాజీ సైనికులందరికి పునరావాసం కల్గించేందుకై ఆదుర్దా పడుతున్నదన్నారు

శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ పి. టి. రాజన్ సభ కధ్యక్షత వహించారు

భారత భూభాగంపై చైనా దురాక్రమణను ఖండిస్తూ ఒక తీర్మానం చేశారు దేశ రక్షణకోసం మాజీ సైనికులంతా త్యాగాలు చేయడానికి సంసిద్ధంగా ఉన్నారనీ ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

### ప్రభుత్వ ప్రకటనల విషయంలో విచక్షణ

#### పత్రికా సంపాదకుల సంఘం నిరసన

న్యూఢిల్లీ, మార్చి 19

అఖిల భారత పత్రికా సంపాదకుల సంఘం ప్రధాన కార్యదర్శిగా శ్రీ గజవీరసింగ్ కోఠారికారిగా శ్రీ కె. బి. దత్తాగారలు ఎన్నికయ్యారు నేడు ఈ ఎన్నిక జరిగిన స్థాయీ సంఘ సమావేశానికి శ్రీ సి. కె. భట్టాచార్య (జనసేవక్) అధ్యక్షత వహించారు

పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు యివ్వడంలో చూపబడుతున్న విచక్షణను గురించి పరిశీలనలు జరిపేందుకు, ప్రెస్ స్వాతంత్ర్య, స్వరూపాలు తెలుసుకొనేందుకు సభ్యత్వ పత్రికలకు ఒక ప్రశ్నావళిని గూడా జారీ చేయటానికి స్థాయీ సంఘం నిర్ణయించింది

### తుపాకులవల్ల ఒకని మరణం

ఢాకా, మార్చి 19

పద్మానది పశ్చిమ తీరాన, ఫరీద్‌పూర్ జిల్లాలోని ఉయూంచీ గ్రామంలో నిన్నసాయంత్రం ఇంతింత ఉత్పాతమని చెప్పటానికి అలవిగాని తుపాన్ వల్ల ఒకవ్యక్తి మరణించాడు 125 గురు గాయపడ్డారు గంగా, బ్రహ్మపుత్ర నదుల సంగమానికి రెండు మైళ్లు [illegible] గ్రామం వున్నది.

### దక్షిణాఫ్రికాకు ఆర్థిక సంక్షోభ ప్రమాదం

#### విదేశీపెట్టుబడుల కొరతదృష్ట్యా సంభవమని ఆర్థిక ప్రవీణుని హెచ్చరిక

జొహన్నెస్‌బర్గ్ మార్చి 19

విదేశీ పెట్టుబడి ద్రవ్యం కొరత వలితంగా దక్షిణాఫ్రికా త్వరలోనే తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన వలసి వస్తుందని కేప్‌టౌన్ ఆర్థిక వేత్త ఒకరు నేడు హెచ్చరించారు

గత సంవత్సరం ఏర్పడిన రాజకీయ కల్లోలం వల అప్పటినుంచీ 10 కోట్ల పౌనుల విదేశీ ద్రవ్యం ఆ దేశాన్ని వదలి పోయిందని ఆయన హెచ్చరించారు ఇప్పటికి కూడా నెలకు ఇరవై లక్షల స్టెర్లింగ్ పౌనుల చొప్పున విదేశీ ద్రవ్యం దేశాన్నుంచి బైటకు పోతున్నదని ఆయన వివరించారు దక్షిణాఫ్రికా రాజకీయ సుస్థిరతలో విశ్వాసం కోల్పోయిన బ్రిటిష్ యూరపియన్ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించు కుంటున్నారని ఆయన అన్నారు

దక్షిణాఫ్రికా వాణిజ్య మండలుల సమాఖ్య సమావేశంలో ప్రసంగిస్తూ ఆయనపై హెచ్చరికను చేశారు కమర్షియల్ బ్యాంకులకు రిజర్వు బ్యాంకు ప్రస్తుతం ఇస్తున్నంత అధికంగా ఎప్పుడూ సహాయం ఇవ్వడం జరగలేదని, విదేశీ నిల్వలు తగ్గిపోతున్నా ఆర్థిక యంత్రాంగాన్ని ఒడుదుడుకులు లేకుండా నడిపించడానికి జరిగే ప్రయత్నమే ఈ ఋణాలని ఆయన అన్నారు విదేశీ పెట్టుబడుల సహాయం లేకుండా దక్షిణాఫ్రికా ఆర్థిక వ్యవస్థ పొట్టపంగి నడువదనీ, ఆర్థిక సంక్షోభాన్ని తప్పించకొనడానికి ప్రస్తుతం భారీ ఎత్తున విదేశీ పెట్టుబడులు అవసరమనీ ఆయన హెచ్చరించారు

#### వాణిజ్యమండలి అధ్యక్షుని హెచ్చరిక

దక్షిణాఫ్రికా వాణిజ్య మండలి అధ్యక్షుడు హెచ్ జె వర్సీకూడా నేడొక హెచ్చరిక చేస్తూ దక్షిణాఫ్రికా ఆర్థిక రంగంలో ముత్తం ఆఫ్రికా నాయకత్వం వహించ వలసి ఉంటుందనీ, అయితే ఈ సితిని సాధించడానికి ప్రభుత్వ విధానాలలో మార్పులు అవసరమనీ ఆయన అన్నారు దక్షిణాఫ్రికాకు ఇతర ఆఫ్రికన్ దేశాలతో ఉన్న సంబంధం కేవలం భౌగోళికమైనది మాత్రమే అన్న ఆర్థికమంత్రి వాదాన్ని ఆయన ఖండించి ఈ సంబంధం అనేక ఇతర రంగాలకు విస్తరించి ఉన్నదని ఆయన నిరూపించారు.

### మొరాదాబాద్‌లో కర్ఫ్యూ

#### కత్తిపోట్లవల్ల ఇద్దరి మరణం

మొరాదాబాద్, మార్చి 19

మొరాదాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలలో నేడు అల్లరు చెలరేగిన ఫలితంగా జిల్లా మేజిస్ట్రేటు నేడు పాక్షిక కర్ఫ్యూను విధించారు. నగరంలోని 2 స్థలాలలో జరిగిన కత్తి పోట్ల ఫలితంగా ఇద్దరు వ్యక్తులు మరణించారు కొన్ని ప్రాంతాలలో తీవ్రమైన అల్లర్లు చెలరేగాయనీ పరిస్థితిని అదుపులో పెటడానికి నగరంలోని కీలక ప్రాంతాలలో పోలీసు కాపలా ఏర్పాట్లు చేశామనీ జిల్లా మేజిస్ట్రేటు ప్రకటించారు

ఈ సందర్భంలో ముందు జాగ్రత్తకుగాను పోలీసులు 28 మంది వ్యక్తులను అరెస్టు చేశారు

నగరంలోని ఒక మసీదు ప్రాంతంలో నిప్పుపెట్టడానికి ప్రయత్నం జరిగినట్టు కూడా తెలుస్తున్నది

### ఎన్నికల అనంతరం శరణార్థుల శాఖ రద్దు

#### కేంద్ర మంత్రి శ్రీ ఖన్నా వెల్లడి

అలహాబాద్ మార్చి 19

శరణార్థుల సముదరణ పునరావాస కార్యక్రమాలపాలు దాదాపు పూర్తయినందువల్ల ఎన్నికల అనంతరం తమ శాఖను ఎత్తి వేయడం సంభవమని కేంద్ర పునరావాస శాఖా మంత్రి శ్రీ మెహర్‌చంద్‌ఖన్నా నేడిక్కడ సూచించారు

ఇన్నాట ఒక అస్పత్రిలోనూ తన విభాగానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. విదేశాల సహాయం లేకుండా తన వనరులతో సే 90 లక్షల మంది నిర్వాసితులకు పునరావాసం కల్పించడం మన ప్రభుత్వం సాధించిన మన విజయాలలో ఒకటని ఆయన అన్నారు ఎంత పెద్ద స్థాయిలో శరణార్థుల సమస్యలు ఉత్పన్నమయిన ఇతర దేశాలలో విదేశీ సహాయం లేనిదే వాటిని పరిష్కరించడం జరుగలేదని ఆయన వివరించి వారు శరణార్థుల పునరావాసానికి కేంద్రం 400 కోట్లను ఖర్చుచేసిందనీ ఈ మొత్తంలో 150 కోట్ల మేరకు శరణార్థుల గృహ నిర్మాణాలకు, 120 కోట్లు వారికి భూసౌకర్యం కలిగించడానికి ఖర్చయ్యాయని శ్రీ ఖన్నా వెల్లడించారు శరణార్థులకు కలిగిన నష్టానికి నష్ట పరిహారం చెల్లించడం మన శరణార్థుల సముద్ధరణ పథకంలో విశిష్టాంశ మని ఆయన పేర్కొన్నారు

### గస్తీనౌకపై ఉత్తర కొరియా దాడి

#### సమితి వరాల నిరసన

వాషింగ్టన్ మార్చి 19

దక్షిణ కొరియాకు చెందిన గస్తీదళాల నౌకపై ఈ నెల 14వ తేదీన ఉత్తర కొరియా దళాలు దాడిచేసి నందుకు సమితి సైనికాధికారి వర్గం నిన్న తీవ్ర నిరసనను తెలియజేశాయి.

### లావోస్ మరో కొరియా కారాదు

#### భారత దౌత్యప్రతినిధి కృషి

వియంటైన్, మార్చి 19

గతవారంలో భారత దౌత్యప్రతినిధి శ్రీ ఇంత్రం ఇక్కడి ప్రాక్ పశ్చిమ రాజ్యాల దౌత్య ప్రతినిధులను, లావోస్ ప్రభుత్వ ప్రతినిధులను కలుసుకొని లావోస్ సమస్యను మరోకొరియా సమస్యలాగా పరిణమించకుండా చేయాలనే తలంపుతో సమాలోచనలు జరిపారు

పాశ్చాత్య దౌత్య ప్రతినిధుల అలోచనలను, బోస్టన్ ప్రభుత్వ అభిప్రాయాలను శ్రీ ఇంత్రం భారత ప్రభుత్వానికి తెలియ పరిచినట్లు భావించ బడుతున్నది అమెరికా తాయిలాండ్ దేశాలు చాలా పట్టుదలగా ఉన్నాయనీ, లావోస్ మరొక మ్యూనిను రాజ్యంగా మారకుండా ఆదేశాలు రెండు ఎంతటికైనా తలపడే ప్రమాదం ఉన్నదని రష్యాను హెచ్చరించినట్టుగా దౌత్య వర్గాలద్వారా తెలిసింది తాయిలాండు సరిహద్దుకు ప్రమాదం సంభవించే పరిస్థితిలో అమెరికా తాయ్‌లాండ్‌లు లావోస్‌లో జోక్యం కల్గించుకునే ప్రమాదం ఎక్కువ కాగలదని గూడా ఆ వర్గాలు తెల పోస్తున్నాయి సీటో రాజ్యాల మంత్రుల సమావేశం మార్చి 26 తేదీన బాంకాంగ్‌లో సమావేశం కానుండటం యీ సమయంలో గమనార్హం

### లావోస్ సమస్య పరిష్కారానికి పద్నాలుగు రాజ్యాల సమావేశం

#### విలేఖరుల గోష్ఠిలో సౌవన్నఫౌమా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19

లావోస్ సమస్య పరిష్కారానికి 14 రాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయటమే ఏకైక మార్గమని లావోస్ మాజీ ప్రధాని సౌవన్నఫౌమా నేడిక్కడ ప్రకటించారు.

14 రాజ్యాల సమావేశం జరిగేలోగా భారత పోలెండ్, కెనడా దేశాలతో కూడుకున్న అంతర్జాతీయ ప్యాకేజ కమిషన్ వెంటనే ఢిల్లీలో సమావేశంజరిపి యుద్ధవిరమణకు ఉత్తర్వు జారీ చేయాలని ఆయన అన్నారు పాత జెనీవా మహా సభకు కాలదోషం పటిందనిదానివల్ల ప్రయోజనం ఉండదని ఆయన పునరుద్ఘాటించారు

అకస్మాత్తుగా ఏర్పాటు చేయబడిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతున్న ప్రిన్స్ ఫౌమా ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిక సంబంధించి సమస్యలో ఎవరికైనా ఆసక్తి ఉంటే 14 రాజ్యాల సమావేశం కొత్త సభ్యులను నియమించ వచ్చునని సూచించారు.

### అగ్నిప్రమాదంలో 23మంది మృతి

జాల్‌గాన్, మార్చి 19

బొంబాయికి 250 మైళ్ళ దూరంలో ఉన్న ఈ పట్టణంలో ఒక నూనె ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం సంభవించి 23మంది ప్రాణాలు కోల్పోయారు మరో 8 మంది గాయపడ్డారు

పిరంతా ఫ్యాక్టరీ ఉద్యోగులు అగ్ని ప్రమాదానికి కారణం లేదు కాని మంటలు [illegible] టానికి ముందు పేలుళ్ళు మాత్రం వినిపించినవి.

## పంచాంగం
### సోమవారం
### 20 మార్చి, 1961

శ్రీ ప్లవ నం॥ఫాల్గుణ శుద్ధ చవితి సాయంత్రం 5.17 వరకు. భరణి రాత్రి 9 32 వరకు. వర్జ్యం ఉదయం 7.11 మొదలు 8.47 వరకు.

వ్యాపారస్తులకు:- వెండి, బంగారాలు మంచి ప్రత్తి, నూలు నిలకడ, మాని దినుసులు మామూలుగా ఉండును. చింతపండు, బెల్లం, మిర్చి, కొబ్బరి, పసుపు మంచి. ధాన్యాలు అవరాలు మార్పులుండవు

రైతులకు:- తిథి, నక్షత్రాలు మంచివికావు. అందువల్ల మామూలు నిత్యకృత్య వ్యవసాయపు పనులు చూచుకొనుట మంచిది.

మంచిచెడ్డలు:- గవర్నమెంటుతో సంబంధించిన పనులకు, కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు, జాబులు దస్తావేజులు, వ్రాయుటకు, శుభకార్య నిర్ణయాలకు, డబ్బు ఇచ్చి పుచ్చుకోడాలకు ప్రయాణాలకు గృహమార్పులకు, స్పెక్యులేషన్‌కు మంచిదికాదు.

అదృష్ట సంఖ్యలు:- 2.1.4

## చేనేత పరిశ్రమకు రిజర్వుబ్యాంకు సహాయం

### శ్రీ బి. వెంకటప్పయ్య వెల్లడి

రాజమండ్రి, మార్చి 19
(ఆంధ్రభూమి విలేకరి)

రిజర్వుబ్యాంకు డిప్యూటీగవర్నర్ శ్రీ బుర్రా వెంకటప్పయ్య 16వ రాత్రి శ్రీనివాస్‌లో శ్రీ ఇనమర్తి వీరభద్రరావు తమ గౌరవార్థము యిచ్చిన విందులో ప్రసంగిస్తూ, తూర్పుగోదావరి జిల్లాలో అమలులోవున్న చేనేత సహకార అభివృద్ధి మాదిరి పథకమునకు రిజర్వుబ్యాంకు సహాయము రెట్టింపు చేయాలనే యోచన గలదని వెల్లడించారు. ఆ విధంగా 1961-62 సంవత్సరంలో రు. 13/16 లక్షల సహాయం లభించవచ్చన్నారు. శ్రీ వీరభద్రరావు ఆంధ్రచేనేత కాంగ్రెసు అధ్యక్షులు.

శ్రీ వెంకటప్పయ్య, ఆంధ్రప్రదేశ్ సహకారసంఘాల రిజర్వుబ్యాంకు వ్యవసాయ పరపతిశాఖ సంయుక్త ప్రధానాధికారి, శ్రీ తిమ్మారాజు సత్యనారాయణ, ఆంధ్రసహకార భూమి తనఖా బ్యాంకు కార్యదర్శి శ్రీ మోదర్ల దత్తాత్రేయులు, రిజర్వుబ్యాంకు సహకార పారిశ్రామికశాఖ ఉప ప్రధానాధికారి శ్రీ కె పద్మనాభన్‌గారు వెంటరాగా రాజమండ్రి సహకార కేంద్ర బ్యాంకును దర్శించారు.

ముందుగా సహకార కేంద్ర బ్యాంకు భవనంలో సతీ-సపరివార సమేతంగా బ్యాంకు అధ్యక్షులు శ్రీ [illegible] గారు యిచ్చిన విం[illegible] సహకార సంస్థల [illegible] నారాయణాబాబు (చేనేత సహకార శాఖ జాయింటు రిజిస్ట్రారు) శ్రీ వాడ్రేవు జగ్గరాజుగార్లు సహకార సంస్థల అర్థిక పరిస్థితులూ-పరపతులపై ప్రసంగించారు.

కేంద్ర బ్యాంకు వారికి ప్రత్యేక కోర్కెలు తీసుకుంటుకు శ్రీ వెంకటప్పయ్య సంతోషం వెలిబుచ్చారు

### స్టేటు బ్యాంకు

శ్రీ వెంకటప్పయ్య స్థానిక స్టేటు బ్యాంకు శాఖను సందర్శించారు ఏజంటు శ్రీ ఎ బి. మోహనరావు వారికిస్వాగతమిచ్చి, మిగిలిన ఉద్యోగుల పరిచయం చేశారు.

### అర్యాపురం స్టోర్సు

తర్వాత అర్యాపురం కో-అపరేటివ్ స్టోర్సును డిప్యూటీగవర్నరు శ్రీ వెంకటప్పయ్య, రిజిస్ట్రారు శ్రీ చంద్రశేఖరంగార్లు దర్శించారు. [illegible] అధ్యక్షులు శ్రీ వాడ్రేవు [illegible], కార్యదర్శి శ్రీ పాన్నాడ [illegible]గార్లు వారికి స్వాగతమిచ్చి [illegible] వ్యాపారం చూపించి ఆర్థిక పరిస్థితులువివరించారు స్టోర్సుబాగా నిర్వహించబడుతున్నదని శ్రీ వెంకటప్పయ్య అభిప్రాయపడ్డారు.

### ప్రకాశనగర్ కాలనీ

తర్వాత శ్రీ వెంకటప్పయ్య ప్రకాశనగర్ గృహనిర్మాణ సహకార సంస్థవారు ఆ కాలనీకి ఏర్పాటుచేసుకున్న నీటిసరఫరా పథకమునకు ప్రారంభోత్సవం జరుపుతూ - రోడ్లు నీటి సరఫరా వగైరా సౌకర్యాలు ఏర్పాటుచేసుకున్నందుకు సంఘం వారినభినందించారు ఆ సంస్థ అధ్యక్షులు శ్రీ ఎస్ రామలింగ మొదలియారు వీరికి స్వాగతమిచ్చి, సంస్థ కార్యకలాపాలను వివరించారు ఈసందర్భంలో సభకు అధ్యక్షత వహించిన రాష్ట్రసహకారశాఖాధిపతి వంనలో తగవులు రెచ్చిపోకుండా పర్యటనలు చేసుకోమని పలహా యిచ్చారు.

---

న్యూఢిల్లి, మార్చి 18

నగరంలోని నష్టమంది ప్రాంతం [illegible]టి మధ్యాహ్నం సంభవించిన అగ్ని ప్రమాదంలో ఒక శ్రీ [illegible] ఒళ్ళు కాలి మరణించారు [illegible] 200 గుడిసెలు కూడా ఈ [illegible]లకు ఆహుతి అయ్యారు ఢిల్లీ. [illegible]ళం 2 గంటలు కృషి [illegible]పులోనికి తెచ్చినది.

# కాంగోపై జనరల్ అసెంబ్లీ పరిశీలన వాయిదాపడే సూచన

—(o)—

## ఉన్నతాధికారులతో హామర్షెల్డ్ సమాలోచనలు

ఐక్యరాజ్యసమితి, మార్చి 19

కాంగోసమస్యపై ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాన్ని వాయిదా వేయాలని ఆసియాఫ్రికా ప్రతినిధివర్గాలు కోరుకున్నాయన్నవార్తలు ఒకవంక వినవస్తుండగా నిన్న ఇక్కడ ఈ సమస్యపై ఉన్నత స్థాయీ చర్చలు జరిగినవి.

కాంగోలో సమితి ప్రత్యేకప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

జనరల్ అసెంబ్లీ కాంగోపైచర్చను పూర్తిచేసేవరకు శ్రీ దయాళ్ ఇక్కడే ఉండి, ఆ తర్వాత లియోపాల్డ్‌విల్లీ తిరిగి వెడతారు.

కాంగోపై జనరల్‌అసెంబ్లీ చర్చ జరపాలని సోవియట్ ప్రతినిధి అంద్రీగ్రోమికో గతవారం అవృతుడు ఎఫ్ హెచ్ ఈ సమావేశం బోలాండ్‌కు వ్రాసినలేఖలో కోరారు. సోమవారం నాడు సమావేశంప్రారంభంకాగలదని భావించబడినది.

అయితే ఈసమావేశం రేపు జరుగుతుందా లేక వాయిదాపడుతుందా అనే విషయం తెలియడంలేదు

### రాజీ సంఘ నివేదిక

కాంగోలో రెండునెలలు గడిపిన ఐక్యరాజ్య సమితి రాజీసంఘం నివేదిక సోమవారంనాడు సమితికి సమర్పించగలదని మొదట్లో అనుకోవటం జరిగింది, కాని వచ్చే వారాంతం వరకు దాని ప్రచురణ సాధ్యం కాకపోవచ్చునని ఇప్పుడు తెలుస్తున్నది

నివేదిక ప్రచురించే ముందు దానిని తమ ప్రభుత్వాలు పరిశీలించాలని కొందరు సభ్యులు కోరినట్టు తెలుస్తున్నది

ఈ నివేదికపై 9 మంది సభ్యులు మాత్రమే సంతకాలు చేశారు ఘనా, మొరాకో ప్రతినిధులు సంతకాలు చేయలేదు. వారికి కొన్ని అభ్యంతరాలు ఉన్నట్టు తెలుస్తున్నది

నైజీరియా దేశస్థుడైన సంఘం అధ్యక్షుడు జాజా వాచుకు కూడా సంతకం చేయలేదు. తమ అభిప్రాయాలను విడిగా వ్రాయనిస్తే తప్ప సంతకం చేయనని ఇప్పుడు ఆయన షరతు పెట్టినట్టు తెలుస్తున్నది.

---

## బందరులో "ప్రజా ప్రణాళిక ప్రదర్శనము"

[illegible]ల్పం, మార్చి 19

కేంద్రప్రభుత్వ రేడియో సమాచార మంత్రిత్వశాఖ వారిచే ఏర్పాటు చేయబడిన "ప్రజా ప్రణాళిక ప్రదర్శనము"నకు కృష్ణా జిల్లా కలెక్టరు డా॥ రామ్ కె. వేపాగారు ఈ నెల 15న స్థానిక పురమందిరంలో ప్రారంభోత్సవము చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ చిట్టా బాలకృష్ణ శాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

వివిధ రంగాలలో భారత ప్రభుత్వము ప్రణాళికలద్వారా అధిస్తున్న ప్రజాహిత కార్యక్రమములనూ, ప్రగతినీ వివరించుతూ శ్రీ యుతులు కొడాలి అంజనేయులు, జీ. వి జోగారావు, ఎ. యస్ అవధాని, కె. వి భాస్కరరావుగార్లు ప్రసంగించారు.

"మనదేశం, మన సంప్రదాయం మన ప్రణాళిక"ను గురించి ఎంతో ఆకర్షణీయమైన మన విశాల భారత దేశానికి సంబంధించిన కొన్ని వివరాలు ఈ ప్రదర్శనలో చూపించారు నలభైకోట్ల ప్రజల జీవిత విధానాలు, వారి పండుగలు, వేడుకలు, దేశ కళ్యాణంకోసం అమలు జరుగుతున్న పంచవర్ష ప్రణాళిక కార్యక్రమాలు కూడా ఈ ప్రదర్శనలో చూపించారు.

శ్రీ కె వి భాస్కరరావు వందన సమర్పణ చేశారు. ఈ ప్రదర్శన ఈ నెల 21వ తేదివరకు వుంటుంది.

(స్వ॥వి)

## అల్వాల్‌లో శ్రీరామ నవరాత్రులు

అల్వాల్, మార్చి 19

శ్రీ సీతారామ నామ సంకీర్తన సంఘం ఆధ్వర్యాన, శ్రీరామ నవమి పర్వంత నవరాత్ర మహోత్సవాలు యీ నెల 17 వ తేదిన ప్రారంభమైనాయి

ఈ ఉత్సవాలు పదిరోజులపాటు శ్రీ వేంకటేశ్వర గుడి సమీపంలో జరుగుతాయి.

ప్రతిరోజు, ఉదయం సుప్రభాత సేవ, మధ్యాహ్నం వాల్మీకి రామాయణ పఠనం, సాయంత్రం సహస్రనామార్చన మొదలగునవి జరుగుతాయి

వీటితోపాటు భజన, హరికథా కాలక్షేపం మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తారు.

## బందరులో "పోలియో" క్లినిక్

మచిలీపట్నం, మార్చి 19

హైదరాబాదు నిలోఫర్ ఆస్పత్రికి చెంది డా॥ శ్రీమన్నారాయణమూర్తి అసిస్టెంటు పబ్లిక్ హెల్తు డైరెక్టరు డా॥ ప్రహ్లాదగార్లు, యిక్కడ జిల్లా వైద్య శాఖాధికారి డా॥ టి. నారాయణ రెడ్డి, యితర జిల్లా ఆరోగ్య శాఖాధికారులతో కలిసి "పోలియో" వ్యాధి సోకినవార్ని ప్రభుత్వ ఆసుపత్రిలో చూశారు ప్రస్తుతం యీ వ్యాధి వుధృతంగా వుందని వారు అభిప్రాయపడ్డారు ఇక్కడ ప్రభుతం ఆసుపత్రిలో ఏర్పాటు చేయబడిన "పోలియో క్లినిక్"కు 50 "పోలియో-వాక్సిన్"లు యిచ్చారు సానిక వైద్యులంతా ఈ వ్యాధి సోకిన వార్ని ప్రభుత్వ ఆస్పత్రికి పంప వలసిందిగా కోరినారు

ఈ వ్యాధి పామర్రు నుంచి, గుడివాడ వరకు, యిటు చల్లపల్లి వరకు వ్యాపించిందనే, సుమారు 250 మందికి సోకిందని యిందులో 6 కేసులు మరణించిన సంఖ్య అని తెలుస్తున్నది పోలియో వాక్యిను యీ ప్రాంతాల వైద్యులకు, ఆస్పత్రులకు అందించారు.

(స్వ. వి)

## కామన్వెల్తు సాంకేతిక శిక్షణ వారోత్సవం

న్యూఢిల్లి, మార్చి 19

పరిశ్రమల అవసరాలను తీర్చేందుకే కాకుండా ఉద్యోగార్హులను ఎక్కువ చేసేందుకు కూడా వృత్తి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అవసరమనే విషయం దృష్టిలోకి తీసుకుని రావడానికై యీ సంవత్సరం అన్ని కామన్వెల్తు దేశాలలోను కామన్వెల్తు సాంకేతిక శిక్షణ వారోత్సవాలు జరుగుతాయి భారత దేశం కూడా యీ వారోత్సవంలో పాల్గొంటుంది.

ఈ వారోత్సవం ఎడింబరో రాజు ప్రోత్సాహంతో ఏర్పాటు చేయబడుతోంది మే నెల 20 వ తేదినుండి జూన్ నెల 4 వ తేదీ వరకు యీ వారోత్సవం జరపాలని బ్రిటను నిర్ణయించుకున్నప్పటికి భారతదేశం యీ వారోత్సవాన్ని సెప్టెంబరు అక్టోబరులలో జరుపు కొంటుంది.

నిపుణులైన కార్మికులు భారత దేశంలో కొరతగా ఉండడంవల్ల యీ భరోత్సవాల నిర్వహణ భారత దేశానికి చాలా ముఖ్యం. నిపుణులైన కార్మికుల కొరతవల్ల పారిశ్రామికాభివృద్ధికి ప్రతిబంధకం ఏర్పడి ఉద్యోగావకాశాలు పెరగటానికి అవకాశం లేకుండా పోతున్నది

ప్రస్తుతం దేశంలో 42,186 మంది అభ్యర్థులకు ప్రధానంగా ఇంజనీరింగు వృత్తులలో శిక్షణ ఇవ్వడానికి సరిపడిన పారిశ్రామిక సంస్థలు 150 ఉన్నాయి తృతీయ ప్రణాళికాంతం నాటికి సుమారు లక్షమంది నిపుణులైన కార్మికులను తర్ఫీదు చెయ్యడానికి సరిపడిన పారిశ్రామిక సంస్థలు మొత్తం 300 పైచిలుకు దేశంలో ఏర్పడతాయి.

## రాయలసీమవిద్యుత్ పనివారల మహాసభ

మార్చి 25, 26 లలో

గుంతకల్లు, మార్చి 19

రాయలసీమ ప్రాంతీయశాఖ ద్వితీయ విద్యుత్ పనివారల మహాసభ మార్చి 25, 26 తేదీలలో గుంతకల్లులో జరుగుతుందని ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ కె.ఆర్. వీరన్న తెలియ చేస్తున్నారు.

## కవిసన్మానం

పెంటపాడు, మార్చి 19

స్థానికోన్నత పాఠశాల అధ్యాపక బృందమువారు అమలాపురం కాపురస్తులు మధ్య శ్రీ పి. అన్నాజీరావుగారిని సిన్మా నించుటకు సాహిత్యగోష్ఠి సమావేశము ఇటీవల ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ టి సుబ్రహ్మణ్యం కవిగారినిపరిచయము చేశారు కవిగారు తమ 'కవితాయాత్ర' వివరించి చెప్పి స్వీయరచనలను వినిపించినారు. కవిగారి ప్రతిభను కొనియాడుచు పలువురు ఉపాధ్యాయులు ఉపన్యసించిన అనంతరము చందన తాంబూల సమర్పణము, సత్కారము జరిగినది.

ఆరోజు రాత్రి ప్రభుత్వ బేసిక్ ట్రయినింగ్‌స్కూలు శిక్షణ పొందుచున్న విద్యార్థులు, అధ్యాపకులు కలసి ఏర్పాటుచేసిన కవితాగోష్ఠిలో కవిగారు సారస్వతోపన్యాసము కావ్య పఠనము గావించినారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కంభంపాటి వెంకటేశ్వర్లుగారు కవిగారిని ప్రస్తుతించి సత్కారసన్మానములు గావించినారు

## కాంగోవారి అసుమానాల నివారణకు కృషి

### లియోపాల్డ్‌విల్లీకి ఇద్దరు సమితిదూతల యాత్ర

ఐక్యరాజ్యసమితి, మార్చి 18

కాంగోలో జాతీయసైన్యాన్ని నిరాయుధం చేయాలని ఐక్యరాజ్యసమితి ప్రయత్నిస్తున్నదన్న అనుమానాన్ని నివారించటానికికాను కాంగో వెళ్ళవలసినదిగా యిద్దరు ఆఫ్రికన్ దూతలకు సమితి ప్రధానకార్యదర్శి డాగ్ హేమర్‌షెల్డు నిన్నరాత్రి ఉత్తర్వులు యిచ్చారు

నైజీరియాకు చెందిన ఎఫ్ సి ఎన్‌బోకిడి, అఫ్రిన్ ఆర్థిక వ్యవహారాల సంఘం ఉపకార్యదర్శి రాబర్ట్‌గార్డినర్ వచ్చే మంగళవారంనాడు న్యూయార్క్‌నుంచి లియోపాల్డువిల్ ప్రయాణమై వెడతారు.

## శ్రీ కాయల సుబ్రహ్మణ్యం వర్ధంతోత్సవం

### ప్రముఖుల ప్రసంగాలు

(బందరు :- మార్చి 19)

"రంగకేసరి" శ్రీ కాయల సుబ్రహ్మణ్యం 17 వ స్మారకసభ శ్రీ కాయల సుబ్రహ్మణ్యం మెమోరియల్ హాలులో పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతను మొన్న జరిగింది.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ విడియాల చంద్రశేఖరరావు సభికులకు స్వాగతం చెప్పారు.

తెలుగు నాటక రంగమున శ్రీ సుబ్రహ్మణ్యంగారు ధరించిన వివిధ పాత్రలను శ్రీయుతులు "నాట్యకళా ధురీణ" అవేటి నాగేశ్వరరావు (సురభి), విన్నకోట వెంకటస్వామి నాయుడు, కాకరమూడి సత్యనారాయణ, సర్ అనుమకొండ వెంకట రామయ్య, వి. ధర్మారావు, అవుల కోటేశ్వరరావు ప్రశంసిస్తూ ప్రస్తుతించారు.

వినోద కార్యక్రమాలలో శ్రీ మేరు మద్దాలి సత్యనారాయణ దుర్యోధనుడి పాత్రాభినయం,'హాస్యకళానిధి శ్రీ బీరం బాపనయ్య హాస్య ప్రదర్శనములు, "రామాంజనేయ యుద్ధం" ఆఖరి సీను ప్రదర్శనలు జరిగాయి."

కార్యక్రమములను సమీక్షిస్తూ ఈ సభకు తోడ్పడిన వారికి శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేసిరి శ్రీ సి హెచ్. సుబ్బారావుగారి జాతీయ గీతంలో సభ ముగిసింది.

# తృతీయ ప్రణాళికలో పాడి పరిశ్రమకు ప్రాధాన్యత

## శ్రీ శ్రీమన్నారాయణ వివరణ

న్యూఢిల్లీ మార్చి 19

వివిధ రాష్ట్రాల పశుపోషణ డైరెక్టర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ. తృతీయ ప్రణాళికా కాలంలో పశుపోషణ, పాడిపరిశ్రమలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మొన్న ఇక్కడ అన్నారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో పశుపోషణ, పాడిపరిశ్రమ పథకాలకు సుమారు రూ 85 కోట్లు ఖర్చుయితే తృతీయ ప్రణాళికా కాలంలో ఇందుకు రూ 90 కోట్లఖర్చు అంచనా వేయబడింది గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అధికమవుతున్న జనాభా అవసరాలకుకాను ఎక్కువ సాలు లభించేలా చేయడంతోపాటు భారతీయ వ్యవసాయ దారులకు మంచి ఎడ్లు దొరికేందుకు పీలు కన్పించేందుకై రాబోయే అయిదేండ్లలోనూ దేశమంతటా పశుపోషణ, పాడిపరిశ్రమలకు సంబంధించిన వివిధ పథకాలు పెద్ద ఎత్తున ప్రారంభిస్తారు.

ఆయన ఇంకా ఇలాఅన్నారు :- ఇటు మన జనాభాకు మంచి పాలు ఇవ్వడమే కాక అటు వ్యవసాయ దారులకు మంచి కోడెదూడలను కూడా ఇవ్వగల మేలురకం ఆవులను అభివృద్ధిచేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. వ్యవసాయం బాగా అభివృద్ధి చెందాలంటే గోవులపోషణ బాలా అవసరం. వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలలో విజయం సాధించేందుకుగాను తృతీయ ప్రణాళికా కాలంలో అన్నిరాష్ట్రాల ప్రభుత్వాలు కూడా వివిధ పశుపోషణ కార్యక్రమాలకు హెచ్చు ప్రాధాన్యం ఇస్తాయని ఆశిస్తున్నాము.

### పాడపరిశ్రమ పథకాలు

గ్రామీణప్రాంతాలనుండి అక్కడ వాడకానికి పోను మిగిలిన పాలు సహకార సంఘాలద్వారా సేకరించి కొనుగోలుదార్ల సహకార సంఘాల ద్వారా పట్టణ ప్రాంతాలలో పాల పంపకం జరగడమే పాడిపరిశ్రమాభివృద్ధి కార్యక్రమాల ప్రధానలక్ష్యం అయి ఉండాలి. ఈ విధంగా జరిగితే, వ్యవసాయదారులు రెండు విధాల ప్రయోజనకరంగా ఉండే మేలిరకం ఆవులను పోషించుకోగలుగుతారు. వ్యవసాయము, పశుపోషణ, పాడిపరిశ్రమ ఈ మూడింటిని సమన్వయ పరచినట్లయితే ఉత్పత్తిని పెంచి గ్రామీణ వ్యక్తులు జీవన ప్రమాణాలను అభివృద్ధి పరచుకొనడం సాధ్యమవుతుంది.

# దేశంలో పంచదార నిల్వలు

## విదేశ మార్కెట్ల కోసం అన్వేషణ

న్యూఢిల్లి, మార్చి 19

ఆహార మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం దేశంలో యీసీజన్‌లో మొత్తం 2.6 మిలియన్ల టన్నుల పంచదార ఉత్పత్తి అయినట్లు తెలుస్తున్నది. నిరుటి ఉత్పత్తి 2.4 మిలియన్ల టన్నులు.

ఈ అధికోత్పత్తి మూలంగా దేశంలో దాదాపు ఒక మిలియను టన్నులు నిలవఉండిపోయే పరిస్థితి ఏర్పడింది.

దేశంలో 2.1 మిలియను టన్నులు వినియోగం కావచ్చునని అంచనా వేస్తున్నారు. క్రిందటి సంవత్సరం నిల్వలు 500 వేలు టన్నులు ఉన్నాయి.

రెండు నెలలకు కావలసిన చక్కెరను నిల్వ చేయాలని భావించినా, ఇంకా అధికంగా మిగిలిపోతుంది.

ఆహార మంత్రిత్వ శాఖ విదేశాల మార్కెట్ల కోసం అన్వేషిస్తున్నది క్యూబాతో అమెరికాకు వివాదం రావటంవల్ల, అమెరికా మార్కెట్టు లభిస్తుందని భావించారు. కాని, ఇప్పటికప్పుడే అమెరికా ఇతర దేశాలతో చక్కెర ఎగుమతికై ఒప్పందం చేసుకొన్నది. అయినా భారత దేశం నుంచి కొంత కొనుగోలు చేయవచ్చు

## శ్రీమతి విజయలక్ష్మికి గౌరవపట్టం

లండన్,మార్చి 19

ఇక్కడ భారత హైకమీషనరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు ఎడింబరో విశ్వ విద్యాలయం వారు జులై 7 న డాక్టరేట్ ఆఫ్ లాస్ అనే గౌరవ పట్టాన్ని ఇస్తారు.

---

అమలు జరుపుతారు.

### రవాణా

సమీక్షా కాలంలో సుమారు 42 64 లక్షల టన్నుల ఆహారధాన్యాలు దిగుమతి అయినవి లేదా స్వదేశంలో సేకరించి నవి-కేంద్రప్రభుత్వం ఖాతాను రైళ్లలో రవాణా అయాయి. ప్రభుత్వం ఖాతాలోనేమి, వ్యాపారస్థుల ఖాతాలోనేమి 1960 వ సంవన్సరం మొదటి 10 నెలల్లో, నెలకు సగటున 73,770 వాగన్లలో ఆహారధాన్యాలను రవాణా చేయడం జరిగింది. 1959 లో సగటున నెలకు 72,220 వాగన్లలో ఆహారధాన్యాలను రవాణా చేయడం జరిగింది.

### పంచదార ఉత్పత్తి

1958-59లో కంటె 1959-60లో పంచదార ఉత్పత్తి సుమారు 5లక్షల టన్నులు పెరిగింది. 1959-60లో 24 22 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అయింది. 1958-59లో కంటె ఇది 26 శాతం అధికం. 1960-61 పెట్టుకున్న 22 5 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని 1959-60 లోనే అధిగమించడం జరిగింది.

### పంచదార పరిశ్రమ

పంచదార పరిశ్రమ ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రథమ ప్రణాళిక ప్రారంభంలో 15 లక్షల టన్నుల నుంచి ద్వితీయ ప్రణాళిక అంతంలో 25 లక్షలటన్నులకు పెంచాలని పంకల్పించారు. ఈ 10 లక్షల టన్నుల అదనపు సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడానికి లైసెన్సులు ఇదివరకే మంజూరు అయాయి ఇందు నిమిత్తం 53 కొత్త ఫాక్టరీలను ఏర్పాటు చేయడం 71 పాత ఫాక్టరీలను అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఈ 53 కొత్త ఫాక్టరీలలో 31 ఇదివరకే ఉత్పత్తి ప్రారంభించాయి అభివృద్ధి పరచవలసిన 71 పాత ఫాక్టరీలలో 34 ఫాక్టరీలను విస్తృత పరచడం పూర్తి అయింది.

### వనస్పతి ఉత్పత్తి

1959లో 3 17 లక్షల టన్నుల వనస్పతి ఉత్పత్తికాగా 1960లో 3 33 లక్షలటన్నుల వనస్పతి ఉత్పత్తి అయింది. సమీక్షాకాలంలో వనస్పతి సరఫరా పరిస్థితి సంతృప్తికరంగా ఉంది. ధరలు, రవాణా, పంపిణీల మీదఎలాంటి కంట్రోళ్ళు లేవు. ఎగుమతి ప్రోత్సాహక పథకంవల్ల, ఎగుమతులు 1959లో 2,772 టన్నుల నుంచి 1960లో 6,822 టన్నులకు పెరిగాయి.

## విద్యారంగంలో సర్వతోముఖాభివృద్ధి

### వార్షిక నివేదిక

న్యూఢిల్లి, మార్చి 19

ప్రాథమిక, సెకండరీ, ఉన్నత విద్యారంగాలలో విస్తృతమైన అభివృద్ధి సాధించబడిందని పార్లమెంటు సభ్యులకు యీమధ్యనే సమర్పించబడిన కేంద్ర విద్యామంత్రిత్వశాఖ తాలూకు 1960-61వ సంవత్సరపు నివేదికలో పేర్కొన్నారు.

1965-66 నాటికి 6-11 ఏళ్ల మధ్య వయస్కులైన బాలలందరికి నిర్బంధ ప్రాథమికవిద్యాసౌకర్యాలు కల్పించడానికిగాను ద్వితీయ ప్రణాళిక అఖరి మూడు సంవత్సరాలలోనూ సాగిన కృషినిగురించి ఈ నివేదికలో ప్రధానంగా ప్రస్తావించబడింది.

బాలలు నడిచి స్కూలుకు వెళ్ళగలిగే దూరంలో ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పాలన్నది ముఖ్య లక్ష్యం.

ఇంతవరకూ జరిగిన ప్రాథమిక కృషి ఫలితంగా 6–11 ఏళ్ళ మధ్య వయస్కుడైన మరో 20 లక్షలమంది బాలలు పాఠశాలలలోచేరారు. అంటే 1960–61 నాటికి మొత్తం 338 లక్షల [illegible] చేశారన్నమాట.

బాలికా విద్యా సౌకర్యాల విస్తరణ సెకండరీ విద్యా వ్యవస సంస్కరణ, పునర్వ్యవస్థీకరణ, అధ్యాపక శిక్షణ, వారి జీతభత్యాలపెంపుదల, ఉన్నత విద్యాసంస్థల అభివృద్ధి–యీ విషయాలను గురించి ఈ నివేదికలో ప్రస్తావించారు.

సెకండరీ పాఠశాలల సంఖ్య ద్వితీయ ప్రణాళికా అఖరున 14వేల నుంచి తృతీయ ప్రణాళిక అఖరయ్యే నాటికి 19 వేలకు హెచ్చుగలదని ఈ నివేదికలో అంచనా వేశారు.

సెకండరీ పాఠశాలలలో నుశిక్షితులైన అధ్యాపకుల శాతం 1950–51 లో 57 నుంచి 1955–56 లో 59కి పెరిగిందని యీ నివేదికలో పేర్కొనబడింది. ఆ శాతం ద్వితీయ ప్రణాళిక అఖరునాటికి 68కి పెరిగిందనీ, తృతీయ ప్రణాళిక అఖరయ్యే నాటికి 75కు పెరుగుతుందనీ, కూడా అందులో ఉంది.

ప్రస్తుతం 3 రాష్ట్రాలలో 11 గ్రామీణ ఉన్నత విద్యాసంస్థలు పని చేస్తున్నాయి అట్టి మరికొన్ని సంస్థలను నెలకొల్పాలని తలంపు.

పాఠశాలల్లో గాంధీ బోధనల ప్రచారం పథకంక్రింద కుమారి మణిబెన్ గాంధీ బీహారు, రాజస్థాన్ రాష్ట్రాలలోకొన్నిర్జి తపాఠశాలలో ఉపన్యాసాలిచ్చారు.

1958–59 లో ప్రారంభించిన అధ్యాపకులకు జాతీయ బహుమతుల పథకం సమీక్షా కాలంలో కూడా కొనసాగించింది. 1960 డిసెంబరులో న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక ఉత్సవంలో 71 మంది అధ్యాపకులకు 1960–61 వ సంవత్సరపు జాతీయ బహుమతులిచ్చబడ్డాయి. వివిధకార్యరంగాలలో జాతీయ ప్రాచీన వస్తు శాఖ గణనీయమైన అభివృద్ధి సాధించింది.

---

# 1960 లో ఆహార పరిస్థితి సంతృప్తికరం

—:(o):—

## ఆహారశాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 19

1960లో భారత ప్రభుత్వం అవలంబించిన ఆహార విధానంలోని ముఖ్యాంశాలు ఏమంటే,కొన్ని రాష్ట్రాలలో గోధుమ, బియ్యం, కొనుగోళ్ళ నిలువుదల, మార్కెట్లకు సరఫరాల పెరుగుదల, దిగుమతుల పెంపుదల, దేశంలో ఆహారధాన్యాలను సమంగా పంపకంచేయడం, ఫలితంగా సరుకు అదివరకు కంటే ఎక్కువగా లభ్యం కావడం, ధరలు తగ్గడం.

ఆహారోత్పత్తి 1958–59 లో 75 మిలియన్ల టన్నులనుండి, 1959-60 లో 71 8 మిలియన్ల టన్నులకుతగ్గినా 1960లో ఉత్పత్తి మొత్తంమీద సంతృప్తికరంగానే ఉన్నట్టు కేంద్ర ఆహారశాఖ వార్షిక నివేదిక వెల్లడిస్తున్నది.

తరుగు రాష్ట్రాలలోను, అవసరానికి మించి స్వల్పంగా ఎక్కువగా ఉత్పత్తిజరిగే రాష్ట్రాలలోను 1959లో వరి, బియ్యం సేకరణను నిలిపివేశారు. మళ్ళీ 1960లో దానిని పునః ప్రారంభించలేదు. అంతేకాక, బహిరంగ మార్కెటులో సరఫరా పరిస్థితి బాగుపడి, ప్రభుత్వంవద్ద గోధుమ నిల్వలు పెరగడంలో 1960సెప్టెంబరు ప్రాంతాల అన్ని రాష్ట్రాలలోను గోధుమ కొనుగోలు చాలించారు. అనేక రాష్ట్రాలలో ఉత్పత్తి ఎక్కువగా లేకపోయినా, మార్కెటులోకి గోధుమ బియ్యం అదివరకుకంటే కొంత ఎక్కువగానే దిగడం ప్రారంభము అయింది. సేకరణ నిలిపివేయడమూ, అంత క్రితం సంవత్సరపు పంటలో మిగిలినధాన్యాన్ని మార్కెటుకు తోలడం ఇందుకు కొంత కారణం అని తోస్తున్నది.

1960 లో మార్కెటు పరిస్థితులు బాగుపడడానికి ముఖ్యకారణం సి. ఎల్. 480 క్రింద బియ్యము, గోధుమల దిగుమతికి అమెరికాతో దీర్ఘకాలిక ఒడంబడిక కుదుర్చుకోవడం. ఈ ఒడంబడిక క్రింద అమెరికా నుంచి నాలుగేళ్లలో 16 మిలియన్ల మెట్రిక్ టన్నుల గోధుమ 1 మిలియను మెట్రిక్ టన్ను బియ్యం దిగుమతి అవుతాయి ఇందువల్ల ప్రస్తుతం దేశావసరాలు తీరడమే కాక, 5 మిలియన్లటన్నుల ఆహారధాన్యాలను నిలవలా ఉంచడానికి కూడా వీలు అవుతుంది 1960 ఉత్తరార్థంలోధరలు తగ్గడంతో, ప్రభుత్వ నిలవలనుండి ఆహార ధాన్యాలకు గిరాకి తగ్గింది ఇందువల్లను, అమెరికా మొదలైన దేశాలనుంచి ఆహారధాన్యాల దిగుమతి మూలంగాను ప్రభుత్వంవద్ద ఆహారధాన్యాల నిలవు పెరగడం ప్రారంభించాయి.

1959 డిసెంబరులో తూర్పు బియ్యం మండలం ఏర్పాటు కావడంతో, ఒరిస్సానుండి పశ్చిమ బెంగాలుకు వరిబియ్యం విరివిగా రవాణా కావడం ప్రారంభమయింది ఇలాగే లైసెన్సు పొందిన టోకు వ్యాపారస్థుల ద్వారా మధ్యప్రదేశ్ నుంచా మహారాష్ట్రకు గుజరాత్‌కు బియ్యం, గోధుమ రవాణాను అనుమతించడం అయింది. ఇందువల్ల తరుగు రాష్ట్రాలలో ధరలు బాగా తగ్గాయి. ఆహారధాన్యాల సరఫరా పరిస్థితి మెరుగు పడడంతో, అనేక రాష్ట్రాలలో అతిథ

# తక్కువ వినియోగం ఎక్కువ ఎగుమతి

—:(o):—

## ప్రభుత్వ ఈ నూతన విధానంవల్ల కాఫీ, చక్కెర, బట్టల ధరలు పెరిగే సూచన

న్యూఢిల్లీ, మార్చి, 19

'తక్కువ వినియోగించుకొని, ఎక్కువ ఎగుమతి చేయండి' ఇది ప్రణాళికా సంఘం ఇటీవల జరుపుతున్న చర్చల సారాంశం. ఎగుమతుల విధానంలో విప్లవపరిణామాలు రాబోతున్నాయని తెలుస్తున్నది.

ఇంతవరకూ, ప్రజల అవసరాలను ముందుగాతీర్చి, మిగిలినదానిని ఎగుమతి చేయాలనే విధానాన్ని అనుసరిస్తూ వచ్చింది ప్రభుత్వం.

మన ముఖ్య ఎగుమతులయిన తేయాకు, జనపనార మొదలగు కొత్త విధానం వల్ల మార్పేమీ ఉండదు.

జీడిపప్పు, మేలురకం కాఫీగింజలు, నూనె గింజలు, మన కొత్త ఇంజనీరింగు పరిశ్రమలలో ఉత్పత్తి అయిన సరుకులు, కొంత పరకు చక్కెర, ప్రత్తి, బట్టలు-ఇవీ ప్రధానంగా యీ కొత్త ఎగుమతి విధాన ప్రభావానికి గురి అవుతాయి వీటి ధరలు బాగా పెరిగే సూచనలున్నాయి.

జీడిపప్పు, కాఫీ గింజలలో కొన్ని రకాల ఉత్పత్తిని ఎగుమతుల కోసం పెంచాలని నిర్ణయించారు.

వీలైనంత ఎక్కువగా విదేశాలకు ఎగుమతులు చేయాలనేది ప్రభుత్వ దృష్టి. ఇది దేశానికి చాలా బాగుకుల సమస్యగా ప్రభుత్వం భావిస్తున్నది.

కొన్ని వస్తువుల విషయంలో ఒక పరిమితికి మించి ఎక్కువగా ఎగుమతి చేయగల స్థితిలో దేశంకాలేదు. అందువల్ల వినియోగాన్ని తగ్గించుకొని ఎగుమతులను ఎక్కువ చేయాలనే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తున్నది.

తృతీయ ప్రణాళికలో 5 ఏండ్లకుగాను మొత్తం 3450 కోట్ల రూపాయల విలువగల ఎగుమతులు చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. అంటే సగటున ఏడాదికి రు 690 కోట్లు. ఈ ఆర్థిక సంవత్సరానికే వెయ్యి కోట్లకు పైగా దిగుమతులు చేసుకోవలసి ఉంటుంది. ఎగుమతులపై పరిశీలన చేస్తున్నవారు యీ లక్ష్యాన్ని పెంచ[illegible]

[illegible] లేకుండా, తమకు లేకుండా ఇతర దేశాలకు ఎగుమతులు చేయటానికి పూనుకోవటం వల్ల వినియోగ వస్తువుల ధరల ఆకాశాన్నంటుతాయి. ఎక్సైజు సుంకాన్ని పరిపుచ్చడం ద్వారా ప్రభుత్వం మధ్య వర్తకుల లాభాలను అరికట్టి, తన ఆదాయాన్ని పెంచుకోటానికి ప్రయత్నించవచ్చు.

కేంద్ర బడ్జెట్‌లో యీ ధోరణి యిప్పటికప్పుడే కనబడుతున్నది. ఈ క్రొత్త విధానాన్ని వర్తింపచేసే విషయం పై మాట్లాడుతూ ఆర్థిక మంత్రి, కొత్త దిగుమతుల భారాన్ని తగ్గించేందుకు, అవసరమైన వస్తువుల మీద తక్కువ పన్ను, అట్టే అవసరం లేని విలాస వస్తువుల మీద ఎక్కువ పన్ను విధిస్తామన్నారు.

ప్రభుత్వ ఎగుమతుల విధానాన్ని నిర్ణయించేందుకు సలహాలిచ్చిన వారిలో అక్స్‌ఫర్డ్ ప్రొఫెసరు డోనాల్డ్ మాక్‌డోగాల్ ఉన్నారు.

వీరు కొంత కాలం నుంచీ ప్రణాళికా సంఘంతో కలిసి పనిచేస్తున్నారు.

నర్‌డోనాల్డ్ ఎగుమతి సమస్య పై వివరాలు పరిశీలిస్తున్నారు. కొద్ది రోజుల్లోనే తమ నివేదికనుసమర్పించవచ్చు.

## గుజ్జుపువ్వాధి నివారణకు చర్య

—:(o):—

### సమన్వయసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 18

దేశంలో గుర్రపువ్వాధి మరింత వ్యాప్తి చెందకుండాను, దానిని నిర్మూలించేదుకూ తగు చర్యలు తీసుకునేందుకుగాను ఒక సమన్వయ సంఘాన్ని భారత ప్రభుత్వం నియమించింది. ప్రజారోగ్యశాఖ కమిషనరు ఈ సంఘానికి అధ్యక్షులు.

భారతదేశంలో తొలిసారిగా 1960 ఏప్రిలు లో గుజ్జుపు వ్యాధి కనిపించింది చాలా గుజ్జాలను ఆ వ్యాధి పొట్టపెట్టుకుంది.

## సిల్చార్‌లో హర్తాళ్

సిల్చార్, మార్చి 18

అస్సాం ప్రభుత్వం అమలుజేసిన అధికార భాషా చట్టంపట్ల ప్రజల అసమ్మతిని వ్యక్తం చెయ్యడానికి గానుసోమవారం పట్టణంలో హర్తాళ్ జరుపబడింది. బెంగాలీలు ఎక్కువగా ఉన్నకాచార్ జిల్లాకు సిల్చార్ ముఖ్య పట్టణం.

## కేరళ మంత్రులపై అరోపణలు

బహిరంగ విచారణ అవసరమని కమ్యూనిష్టు పార్టీ తీర్మానం

ట్రివేండ్రం, మార్చి 19

కేరళ ముఖ్య మంత్రి పైనా, ఇతర మంత్రులపైనా శాసన సభలో పి. యస్. పి. కమ్యూనిస్టు సభ్యులు బహిరంగంగా చేసిన అరోపణలపై విచారణ అవసరమని కేరళ కమ్యూనిస్టు పార్టీ నేడొక తీర్మానం చేసింది. ఈ అరోపణలను నిరూపించే సాక్ష్యాధారాలను కూడా తాము అందజేయగలమని అరోపకులు తెలియజేసిన దృష్ట్యా తప్పని సరిగా విచారణ జరిపించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని పార్టీ పేర్కొన్నది. అయితే ఈ అరోపణలు చేసిన పి. యస్. పి సభ్యుడు శ్రీ జనార్దన్‌ను పార్టీ నుంచి బహిష్కరించడం శోచనీయమని పార్టీ పేర్కొన్నది. ముంద్రా వ్యవహారంలో కూడా అధికార పక్ష సభ్యుడే ఈ వ్యవహారాన్ని లేవనెత్తిన ఉదంతాన్ని పార్టీ ప్రస్తావించింది.

## హిందీలోకి మంగోలియా రచనలు తర్జుమా

న్యూఢిల్లీ, మార్చి 19

ప్రఖ్యాత మంగోలియా కవి, పండితుడు కీ॥ శే॥ దశదోర్జిన్ నత్సగోర్జీ (1906-37) రచనలను హిందీలోకి తర్జుమా చేసేందుకు సాహిత్య అకాడమీ పూనుకున్నట్టు మంగోలియా దౌత్యాలయం ప్రకటించింది. [illegible] సమ్యగోర్జీ చాలా చిన్నవయసులోనే మరణించినా మంగోలియా సాహిత్యంపై ఆయన రచనల ప్రభావం, నాటకరంగ పద్య, గద్య రచనలతో సాహిత్యానికే వన్నె తెచ్చారు.

## దక్షిణకొరియా మాజీ మంత్రికి జన్మఖైదు

సియోల్, మార్చి 18

దక్షిణ కొరియా మాజీ హోం మంత్రి, సియోల్ మాజీ మేయర్‌లకు 1956 లో ప్రధాని డాక్టర్ జాన్‌వంగ్ (సింగ్మన్‌రీ ప్రభుత్వంలో ఉపాధ్యక్షుడుగా పని చేశారు.) ను హత్య చేయటానికి ప్రయత్నించారన్న నేరానికి సియోల్ అప్పీలు కోర్టు యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించింది.

మాజీ పోలీసుశాఖాధిపతి, బాంగ్ ఛాన్‌కిమ్, మరో ముగ్గురు మాజీ పోలీసు అధికారులకు కోర్టు 15 సంవత్సరాల శిక్ష విధించింది.

## దక్షిణాఫ్రికా సమితి సభ్యత్వం

—:(o):—

### ఆదేశమే తేల్చుకోవలసిన విషయమని శ్రీ నెహ్రూ వివరణ

ఫ్రాంక్‌ఫర్ట్, మార్చి 19

కామన్వెల్తు నుంచి దక్షిణాఫ్రికా నిర్గమనంలో కామన్వెల్తు బలపడిందనే నేను భావిస్తాను. కామన్వెల్తులో సభ్యత్వం వుంచుకొని జాతివివక్షనా విధానం అనుసరిస్తూండే దక్షిణాఫ్రికా వల్ల కామన్వెల్తుకు బలహీనత తప్ప బలం చేకూడదని శ్రీ నెహ్రూ వివరించారు.

లండన్ నుంచి స్వదేశానికి వెళ్ళిపోతున్న భారత ప్రధాని నేడు కూడా విమానాశ్రయంలో కొద్ది క్షణాలు ఆగారు పత్రికా విలేఖరులు కలుసుకోగా వారు పైఅభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు ఐక్యరాజ్య సమితి ఇటీవల కొన్ని సంవత్సరాలుగా ఎటూ కాయడు జాతి వివక్షనా విధానాన్ని విరమించు కోవలసిందిగా కోరుతూ సమితి తీర్మానం చేస్తునే వున్నది సమితిలో సభ్యత్వం కలిగి వుండాలా తమా అనేది సమితికి సంబంధించిన విషయం కాదని, ఆ విషయాన్ని దక్షిణాఫ్రికా తనకు తానే నిర్ణయించుకోవలసి వారని వారు అభిప్రాయ పడ్డారు.

## కాంగోసమాఖ్యలో చేరాలని గిజెంగాపై ఒత్తిడి

లియోపోల్డ్ విల్లీ, మార్చి 19

కసావుబూ కేంద్ర ప్రభుత్వం ఇతర కాంగో నాయకులతో కలిసి (కాన్‌ఫెడరేషన్) సమాఖ్యగా ఏర్పడటంతో లుముంబా అనుకూల గిజెంగాకు ఒక సమస్య ఎదురైంది. కటంగా రాష్ట్రాన్ని కూడా యీ సమాఖ్యలో చేర్చాలని గిజెంగాపై ఒత్తిడి అధికమైంది.

కటంగా రాష్ట్రాన్ని సమాఖ్యలో చేర్చే విషయాన్ని పరిశీలించేందుకు స్టాన్లివిల్లీ ప్రభుత్వ ప్రతినిధులు, కసావుబు ప్రభుత్వ ప్రతినిధులు తటస్థ ప్రాంతంలో సమావేశ మవుతారని తెలుస్తున్నది.

స్టాన్లివిల్లీ సేనాధిపతి జనరల్ లుండులాతో కసవుబూ, ప్రధాని ఇలియో సంప్రతింపులు జరుపుతున్నారు.

ఈ సమాఖ్య నిర్ణయం జరిగిన మదగాస్కర్ సమావేశానికి లుండలా, ముఖ్యమంత్రి మంజికలా హాజరుకాకుండా గిజెంగా అడ్డగించాడని ఇప్పుడు తెలుస్తున్నది.

మొదట్లో గిజెంగా స్వయంగా యీ సమావేశానికి హాజరవుతాడని విశ్వసించారు. కాని ఆయన వెళ్లలేదు.

## కాంగోలో బయటి దేశాల జోక్యం

### అధికంగా ఉందని అమెరికా ఉపవిదేశాంగ మంత్రి వెల్లడి

న్యూయార్కు, మార్చి 19

కాంగోలో బయటి దేశాల జోక్యం చాలా ఎక్కువగా ఉన్నదనీ, కాని ఈ జోక్యం ఎవరిదో తనకు తెలియదనీ అమెరికా ఉపవిదేశాంగ మంత్రి మెనన్ పలియమ్స్ నేడిక్కడ అన్నారు. 16 ఆఫ్రికాదేశాలలో పర్యటన జరిపి ఆయన నిన్న ఇక్కడకు వచ్చారు. తన పర్యటనానుభవాలపై ఈయన అధ్యక్షుడు కెన్నెడీకి, విదేశాంగ మంత్రి డీన్‌రస్కుకు ఒక నివేదిక సమర్పిస్తారు తాను వళ్ళిన ప్రతిచోటా ప్రజలు అమెరికా పట్ల విపరీతమైన సుహృద్భావాలున్నీ అభిమానాలను వ్యక్తం చేశారని విలియమ్స్ అన్నారు. అధ్యక్షుడు కెన్నెడీ పట్ల ఆఫ్రికన్ నాయకులు అనేకులకు సుహృద్భావం ఉన్నదని ఆయన వివరించాడు.

ఆఫ్రికాలో మహత్తరమైన విప్లవం సర్వత్రా గోచరిస్తున్నదనీ, ఆఫ్రికా ఎదుర్కొంటున్న సమస్యలు మహత్తరమైనవనీ, భవిష్యత్తు కూడా మహత్తరంగా ఉంటుందనీ ఆయన వివరించారు.

## అసభ్యపోస్టర్ల సమస్య

### ప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 19

అసభ్యసినిమా పోస్టర్ల విషయమై ఆచార్యభావేసాగిస్తున్న ఆందోళనను గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని, శ్రీ మొరార్జీదేశాయ్ న్యాయశాఖామంత్రి శ్రీ అశోక్ సేన్‌తోను, సమాచార శాఖామంత్రి శ్రీ కేస్కార్‌తోను సంప్రదించారని తెలుస్తున్నది.

ఈ విషయంపై ఇంతకుముందే శ్రీ దేశాయ్ ఫిలింరంగంలోని ప్రముఖులతో చర్చించారు.

ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలపై న్యాయశాస్త్రరీత్యా కొన్ని ప్రతిబంధకాలున్నట్టు తెలుస్తున్నది. చిత్రాన్ని సెన్సారు చేసేహక్కు సినిమాఫోటోగ్రాఫ్ చట్టంక్రింద ఉన్నా, పోస్టర్లను సెన్సారు చేసేహక్కులేదు. చిత్రంలో వున్న కొన్ని భాగాలను సెన్సారుచేసేహక్కువున్నా, ఆ భాగాలను అడ్వర్టయిజుమెంటుక్రింద ఉపయోగించకుండా నిషేధించే హక్కులేదు.

అంతేకాకుండా "అసభ్యం" అనే మాటకు చట్టంలో సరియైన నిర్వచనంలేదు. న్యాయమూర్తులుకూడా ఈ విషయం అభిప్రాయ భేదాలు కలిగి ఉన్నారు.

అందువల్ల చట్టాన్ని మార్చబోయేముందు "అసభ్యం" అనే పదాన్ని నిర్వచించ వలసి ఉంటుందని భావిస్తున్నారు.

## భారత ప్రభుత్వ చిహ్నం

### వాడుకకు షరతులు

న్యూఢిల్లీ, మార్చి 19

అశోకస్తంభంతో మూడుసింహాలు, ధర్మచక్రం వున్న భారత ప్రభుత్వ చిహ్నాన్ని భారతప్రభుత్వ అధికారం పొందిన ఉద్యోగులు మాత్రమే ఉపయోగించాలని దేశీయాంగ మంత్రిత్వశాఖ యీనాకొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఆ విధంగా భారతప్రభుత్వ అధికారంపొందకుండాప్రభుత్వచిహ్నాన్ని ఉపయోగించే వ్యక్తులపై 1940వ సంవత్సరపు ట్రేడ్‌మార్కుల చట్టం క్రిందా, చిహ్నాలూ, పేర్లు (అక్రమ వాడకనివారణ) చట్టం(1950)క్రిందా చర్య తీసుకోబడుతుందని కూడా అందులో ఉంది.

ఉగాదినాడు నగరంలోని జైనీస్ గార్డెన్స్‌లో కన్యాకుల్కం నాటక ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులను అభినందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య.



బొంబాయిలో నిర్వహించబడుతున్న యాత్రా విశేషాల ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ ప్రదర్శనశాల

# సంపద పంపిణీకి సహకారమార్గం

## రక్షణమంత్రి శ్రీ మీనన్ ఉద్బోధ

బొంబాయి, మార్చి 19

వివిధ జీవితరంగాలలో సహకార మార్గాన్ని అనుసరించడంవల్ల సంపదను అందరికీ సమానంగా పంపిణీ చెయ్యడం సాధ్యం కాగలదని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నిన్నిక్కడ అన్నారు.

ప్రస్తుత బొంబాయి సహకార సంస్థ సమావేశంలో ప్రసంగిస్తూ వ్యక్తి మనుగడకు, జాతి మనుగడకు కూడా జీవిత ప్రమాణాలు అభివృద్ధి చెందడం అవసరమని ఆయన అన్నారు. ఉత్పత్తి అధికం కావాలనీ, ఈ అధికోత్పత్తి ఫలితాన్ని అందరూ పంచుకోవాలనీ ఆయన వివరించారు. పరస్పర సహాయానికి ప్రోత్సహించడమే సహకారోద్యమ లక్ష్యమనికూడా ఆయన అన్నారు. వివిధ దేశాలలో సహకార వ్యవస్థ అభివృద్ధి చెందిన రీతులను ఆయన వివరించి సౌష్టవమైన మార్గంలో నడచే సహకార వ్యవస్థ లేకపోతే ఇండియా అభివృద్ధిని సాధించడం దుస్తరమని ఆయన స్పష్టంచేశారు.

## మోటారు ప్రమాదంలో 12 మంది మృతి

సిమ్లా, మార్చి 19

హిమాచల్ ప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ శాఖకు చెందిన ఒక మోటారు 'ట్రక్కు' ఇక్కడికి 80 మైళ్ళ దూరంలోఉన్న రాంపూర్‌వద్ద, నిన్న పెద్ద గోతిలో పడటంతో అందులో ప్రయాణం చేస్తున్న వారిలో 12 మంది మరణించినట్టు ఇక్కడికి వార్తలందాయి మరణించినవారిలో అధికసంఖ్యాకులు కూలీలు.

## స్త్రీ విద్యా వ్యాప్తిలో మహిళల పాత్ర

### కాంగ్రెస్ కార్యదర్శిని అభిమైతీ ఉద్బోధ

భోపాల్, మార్చి 19

కాంగ్రెస్‌లోని మహిళా కార్యకర్తలు తమ కృషిని సాంఘిక సంక్షేమరంగానికే పరిమితం చేయక, స్త్రీలలో రాజకీయ చైతన్యాన్ని, విద్యను వ్యాప్తి చెయ్యడానికి పూనుకొనాలని కాంగ్రెస్ కార్యదర్శిని శ్రీమతి అభమైతీ నేడిక్కడ ఉద్బోధించారు.

రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, పార్లమెంటు, శాసన సభలలోని మహిళా సభ్యులు పాల్గొన్న ఒక సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె పై విధంగా అన్నారు. వచ్చే సాధారణ ఎన్నికలలో పార్టీ పోటీ చేసే స్థానాలలో సూటికి 15 సీటులను మహిళలకు కేటాయించాలని కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించిన దృష్ట్యా, ఈ బాధ్యతల స్వీకరణకు గాను మరింత దీక్షతో ప్రజలలో పని చేయవలసిన బాధ్యత మహిళలపై ఉన్నదని ఆమె విజ్ఞప్తి చేశారు రాజ్యాంగం స్త్రీలకు కూడా పురుషులతో సమాన హక్కులను ప్రసాదించినదనీ, ఈ హక్కులను ఉపయోగించుకొనవలసిన బాధ్యత మహిళలపైనే ఉన్నదనీ ఆమె వివరించారు కాంగ్రెస్ లక్ష్యాలను సాధించడానికి గాను, ఆ సంస్థలో మహిళలకు ప్రత్యేక విభాగం ఉండడం తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు.

## అంబదబ్లమ్ శిఖరారోహణ

### బ్రిటిష్ జట్టు విజయం

ఖాట్మండు, మార్చి 19

ఎవరెస్టు సమీపంలో ఉన్న అంబదబ్లమ్ అనే 22,300 అడుగుల ఎత్తుగల శిఖరాన్ని బ్రిటిష్ పర్వతారోహకుడు డాక్టర్ మైకేల్ వార్డు చేరినట్టు తెలుస్తున్నది.

హిమాలయ శిఖరాలలో అత్యంత క్లిష్టమైన శిఖరాలలో ఒకటిగా యీ శిఖరం పరిగణించబడేది. 1959 లో ఈ శిఖరారోహణకు ఒక బ్రిటిష్ బృందం విఫల ప్రయత్నం చేసి ఇద్దరు సభ్యులను పోగొట్టుకున్నది. [illegible] నాయకత్వాన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన బృందంలో డాక్టర్ వార్డ్ కూడా ఒక సభ్యుడు. డాక్టర్ వార్డ్ బృందంతో ఈ శిఖరారోహణలో పాల్గొన్న ఒక షెర్పాకాలు విరిగిపోవడం తప్ప ఈ బృందానికి ఇతర నష్టాలు కలుగలేదు.

# వెంవర్డ్ వాదానికి మెంజీస్ తాళం

## జాతి విచక్షణ ఆంతరంగిక వ్యవహారమని ప్రకటన

లండన్, మార్చి 19

జాతి విచక్షణ విధానం దక్షిణాఫ్రికా ఆంతరంగిక వ్యవహార మన్న దక్షిణాఫ్రికా ప్రధాని వెర్వర్డ్‌వాదంతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని ఆస్ట్రేలియా ప్రధాని రాబర్ట్ మెంజీస్ నేడిక్కడ అన్నారు.

సభ్య దేశంతన ఆంతరంగిక వ్యవహారాలపై ప్రధానుల సభ చర్చించరాదని పట్టు పట్టి నందువల్ల సభ్యత్వాన్ని వదులుకొన వలసిన పరిస్థితి ఏర్పడడం ఒక చిక్కు సాంప్రదాయాన్ని సృష్టించినదనీ, ఇటువంటి చిక్కులు ఇకముందు కూడా ఏర్పడే ప్రమాదం ఉన్నదనీ ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికా కామన్వెల్తు నుంచి బైటికి లగడం తనకు చాలా బాధ కలిగించిందనీ, కాని కామన్వెల్తు ప్రధానులలో కనీసం సగం మంది దక్షిణాఫ్రికా వైఖరిపట్ల అవిముఖ్యాన్ని వ్యక్తం చేశారనీ ఆయన వివరించారు. [illegible] ఆయా రాష్ట్రాలతో బాంధవ్యం [illegible] కొల్పుకోవాలని సూచించగా దక్షిణాఫ్రికా ప్రధాని తన అభిప్రాయాన్ని తెలియజేశారనీ, ఈ విషయంలో ఆయన నిక్కచ్చి ఆయన సమర్థనీయమే అన్నారు.

## దక్షిణాఫ్రికా నిష్క్రమణకు నైజీరియా ప్రధాని హర్షం

లాగోస్, మార్చి 19

కామన్వెల్తు నుంచి దక్షిణాఫ్రికా నిష్క్రమించడం హర్షణీయమని నైజీరియా ప్రధాని అబూబకర్ తఫావాలేవా [illegible] దక్షిణాఫ్రికా సమస్యపై తాము కామన్వెల్తు నుంచి బైటికి నడవ వలసి వచ్చినట్లుకూడా చాలావా అన్నారు. దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాన్ని తాము ప్రతిఘటిస్తూనే ఉండగలమని ఆయన స్పష్టం చేశారు. కామన్వెల్తు సమావేశం నుంచి తిరిగి రాగానే విమానాశ్రయంలో విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఒక వ్యక్తి సల్లవాడైనంత మాత్రాన ఆ వ్యక్తిని రెండవ రకం మనిషిగా పరిగణించే విధానం ఏహ్యమైనదనీ, దానిని తాము తుది వరకు ప్రతిఘటించగలమనీ ఆయన అన్నారు. దక్షిణాఫ్రికా పై ఆర్థిక ఆంక్షలను, ప్రయోగించడం, సమితి జోక్యానికి ప్రయత్నించడం మొదలైన చర్యలను తాము తీసుకొనగలమని ఆయన అన్నారు. దక్షిణాఫ్రికా ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై తప్ప ఆదేశ ప్రజలపై తమకెట్టి విరోధ భావం లేదనీ, కామన్వెల్తులు, ప్రపంచ ప్రజలకు ఆమోదకరంగా ఉండే విధంగా తన విధానాలను మార్చుకొనవలసిన బాధ్యత దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై ఉందనీ ఆయన అన్నారు. దక్షిణాఫ్రికా కామన్వెల్తు నుంచి బైటికి లగినంత మాత్రం చేత తమలక్ష్యం సిద్ధించలేదనీ, జాతి విచక్షణ విధానానికి దక్షిణాఫ్రికా స్వస్తి చెప్పేవరకు తమ పోరాటం కొనసాగ గలదనీ ఆయన వివరించారు.

లండన్, మార్చి 19

గత సంవత్సరం మార్చి 21 వ తేదిని పార్క్‌విల్లే కాల్పులలో మృతి చెందిన 72 మంది స్మృతి చిహ్నంగా నేడు 2 వేలమంది ప్రశాంతంగా ప్రదర్శనలు జరిపారు.

# ఉత్తర అంగోలాలో సామూహికహత్యలు

## పరిస్థితిని అదుపులో పెట్టడానికి సైనిక దళాల తరలింపు

లిస్బన్, మార్చి 19

ఉత్తర అంగోలాలో గతవారం కాంగో సరిహద్దుదాటి వచ్చిన విధ్వంసకులు గ్రామస్థులపై దాడి జరపి కొన్ని డజన్లమంది స్త్రీ, పురుషులు, పిలలను హతమార్చినట్టు తెలిసినదని, అక్కడి పరిస్థితిని అదుపులో పెట్టడానికి సైన్యాలను తరలించినట్టు అంగోలా గవర్నరు జనరలు ప్రతినిధి ఒకరు నిన్న యిక్కడ వెల్లడించారు.

అంగోలా రాజధాని అయిన లువాండానుంచి మాట్లాడుతూ అప్రతినిధి గ్రామస్థులపై దౌర్జన్యాలు జరగకుండా ఈ సైన్యాలు రక్షణ కల్పిస్తాయన్నారు. ఈ దౌర్జన్యాలు చేస్తున్న వారికోసం సాగిస్తున్న అన్వేషణ విపరాలేమీ తెలియటంలేదు కాని కాంగో సరిహద్దుకు దక్షిణంగా 140 మైళ్ళదూరంలో వున్న ప్రాంతంలో ఈ దౌర్జన్యవాదులను మూడు వైపులనుంచి సైన్యాలు చుట్టుముట్టినట్లు లిస్బన్ వార్తాపత్రిక లువాండా విలేకరి తెలియచేస్తున్నాడు

ఈ దౌర్జన్యవాదులు కాంగో సరిహద్దులుదాటి, సరిహద్దుకు 200 మైళ్ళ దూరంలో ఉన్న కాఫీ పండించే కేంద్రాలలోకి ప్రవేశించారు.

వారిని సరిహద్దుల్లోకి చేరకుండా స్థానికప్రజలు, యూరపియన్లు సైనికులకు సహాయపడుతున్నారని పోర్చుగీసు వార్తా సంస్థ తెలియచేస్తున్నది. అనేక గ్రామాలలో ఈ దౌర్జన్యవాదులుప్రజలనుచిత్రవధలుచేశారు.

## కేంద్ర రేడియో కార్యక్రమ సలహాసంఘం

### శ్రీ రామచంద్రన్‌కు సభ్యత్వం

న్యూఢిల్లీ, మార్చి 19

కేంద్ర కార్యక్రమ సలహా సంఘానికి రెండు సంవత్సరాలవరకు యీ క్రింది వారు సభ్యులుగా నియమితులయ్యారు.

శ్రీమతి అమ్ముస్వామి నాథన్ (మద్రాసు), శ్రీ కె. ఆర్. కృపలాని (న్యూఢిల్లీ), శ్రీ ఎ. ఎస్. మూర్తిరావు (బెంగుళూరు), శ్రీమతి ఎమ్. పద్మనాభన్, (ఇండోరు), సిక్సా (హిస్సార్ జిల్లా) లోని జాతీయ కళాశాల ప్రిన్సిపాలు సర్దార్ గుర్బచన్‌సింగ్ తలీబ్ గౌహతి విశ్వవిద్యాలయం, పాకశ్రీ ఆఫ్ ఆక్సుకు డీను ఆచార్య బిరించి కుమార్ బారువా (గౌహతి), నాగార్జునకొండ(గుంటూరుజిల్లా) తవ్వకాల ప్రత్యేక అధికారి శ్రీ ఎ. ఎన్. రావు చందన్.

ఈ కార్యక్రమ సలహా సంఘం రేడియో సమాచార మంత్రులశాఖకు ప్రసారమయ్యే కార్యక్రమాలను రూపొందించడంలో సలహాలు ఇస్తుంది.

## దక్షిణాఫ్రికా పోర్చుగల్ విధానాలు

### యుగోస్లావ్, లైబీరియాల అధ్యక్షుల విమర్శ

మొన్రోవియా, మార్చి 18

పోర్చుగీస్ ప్రభుత్వం అంగోలాలో దక్షిణాఫ్రికా ప్రభుత్వ శ్వేతేతరుల పట్ల అనుసరిస్తున్న విధానాలు మానవత్వానికి విరుద్ధంగా ఉన్నాయని, మానవుని ప్రాథమిక హక్కులకే భంగకరంగా ఉన్నాయని యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, లైబీరియా అధ్యక్షుడు విలియం టబ్‌మన్ నేడు చేసిన సంయుక్త ప్రకటనలో నిశితంగా విమర్శించారు, కాంగో పరిస్థితి ప్రపంచ శాంతికి భంగం కలిగించే విధంగా ఉన్నదని వీరు పేర్కొన్నారు లైబీరియాలో 5 రోజుల పర్యటన పూర్తిచేసుకొని గినీ పర్యటనకై మార్షల్ టిటో వెళ్ళిన సందర్భంలో ఈ సంయుక్త ప్రకటన విడుదల చేయబడింది.

## పోలండ్ పట్ల వాటికన్ వైఖరి

### గోములా్కా నిశితవిమర్శ

వార్సా, మార్చి 19

ప్రజా ప్రభుత్వంపట్ల వాటికన్‌లోని రోమన్‌కేథలిక్ పీఠం శత్రుత్వ వైఖరిని అవలంబించి పోలండ్‌లోని రోమన్ కేథలిక్ మతవర్గాలలో ఈ వైఖరిని చొప్పింప జూస్తున్నదని పోలండ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి గోములా్కా నిన్న ఇక్కడ విమర్శించారు.

కమ్యూనిస్టుల ప్రాబల్యం గల నేషనల్ యూనిటీఫ్రంట్ సమావేశంలో ఎన్నికల సందర్భంలో ప్రసంగిస్తూ అయన పై విమర్శ చేశారు. మతాధికారులు ప్రభుత్వంపట్ల విశ్వాసరాహిత్యం, దేశ అనుగుణంగా వర్తించాలని తాము కోరుతున్నామనికూడా ఆయన వివరించారు. మతాధికారులుకూడా పోలండ్ ప్రజలకనుక దేశ చట్టాల ప్రకారం వారు నడచుకొనేటట్టు చేసే అధికారం, బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని ఆయన వివరించారు. ప్రజాప్రభుత్వ విధానాలకు అనుగుణంగా లేని వాటికన్ విధానాలను అమలు చేయవలసి రావడంచేత పోలండ్‌లో మతాధికార వర్గం చిక్కు పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తున్నదని ఆయన అన్నారు. పాఠశాలలలో మతబోధన పూర్తిగా స్వస్తి చెప్పడం మతానికి విరుద్ధమైన చర్య కాజాలదని గోములా్కా సమర్థించారు.

## ఏప్రిల్ 10 లోగా తాత్కాలిక సహాయం

### జనపనార మిల్లు కార్మిక సంఘ తీర్మానం

(స్వకీయ విలేకరి)

ఏలూరు, మార్చి 19

స్థానిక జనపనార మిల్లు కార్మిక సంఘ సభ్యుల సాధారణ సమావేశం గత వారంలో కేసరి టాకీసు హాలులో సంఘ ఉపాధ్యక్షుడు ఎ. పానకాలు అధ్యక్షతను జరిగింది.

కార్మిక నాయకుడు శ్రీ జె. వి. కె. వల్లభరావు కార్మికుల సమస్యలను గురించి ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ పూడి అప్పలస్వామి ప్రసంగిస్తూ 1960 కి కార్మికులకు రావలసిన బోనసు గురించి మాట్లాడారు.

పండిత గోవింద వల్లభపంత్ మరణంపట్ల సానుభూతి తెలియచేస్తూ ఒక తీర్మానం చేశారు.

ఏప్రిల్ 10 లోగా కేంద్రప్రభుత్వం నియమించిన త్రయిపాక్షిక సంఘం సిఫారసుల ననుసరించి తాత్కాలిక సహాయాన్ని మిల్లు యజమానులు ఇవ్వకపోతే 11తేదినుంచి సమ్మెచేయటానికి నిర్ణయిస్తూ మరో తీర్మానం చేశారు.

బోనసు ఇస్తున్న పద్ధతులను నిరసిస్తూ మరో తీర్మానం చేశారు.

ఈ తీర్మానాలను ఆఫీసు కార్యదర్శి శ్రీ వానపల్లి ఆదినారాయణ ప్రతిపాదించారు.

లుముంబా మరణానికి సానుభూతి తెలియచేస్తూ మొబుటూ దారుణ హింసా కాండను ఖండిస్తూ కూడా తీర్మానించారు

## గ్రంథాలయోద్యోమ వ్యాప్తికి విరాళం

### ప్రభుత్వానికి గ్రంథాలయ సంఘ కార్యవర్గం అభ్యర్థన

హైదరాబాదు, మార్చి 19

ఈ నెల 12 వ తేది సాయంకాలము నాలుగు గంటలకు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘంయొక్క కార్యనిర్వహణ సమితి సమావేశము హైదరాబాదులోని సంఘ కార్యస్థానంలో సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు ఎల్.ఎల్.బి. గారి అధ్యక్షతన జరిగినది.

ప్రారంభంలో సభ్యులు కీర్తిశేషులు శ్రీ గోవింద వల్లభ్ పంత్, డాక్టర్ వి ఎస్. కృష్ణ, డాక్టర్ వేజెళ్ల శ్రీ రామమూర్తి చౌదరి, శ్రీ జాగర్ల మూడి కుప్పస్వామి చౌదరి, శ్రీ పుతుంబాక సీతారామయ్య, శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి, శ్రీ గోపరాజు వెంకటాచలపతిరావు, కవిసార్వభౌమ శ్రీ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి, శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి శ్రీ కోటంరాజు రామారావు గార్ల మరణములకు సంతాపమును వెలిబుచ్చుతూశ్రద్ధాంజలుల సమర్పించిరి.

అధ్యక్షులు గతసమావేశ వృత్తాంతములను చదివి చెప్పిన మీదట సభ్యులు వీని నామోదించిరి. సంఘ పక్షమున శ్రీ గాడిచర్ల హరి సర్వోత్తమరావు గారి సభలుసమావేశములు, శ్రీ పాతూరి నాగభూషణం గారి పఠన మందిరాలు, గ్రంథాలయ గీతాల ద్వితీయ ముద్రణములను వెలువరించుటకు సమ్మతించు

# సహకారోద్యమ విజయానికి నీతి నిజాయితీలు ముఖ్యం

—:(o):—

## అసిఫ్‌నగర్ శిక్షణాలయంలో శ్రీ వెంకటప్పయ్య ఉద్బోధ

హైదరాబాదు, మార్చి 19

సహకార కార్యకర్తలు నీతి నిజాయితీలకు పేరుపొందిన వారుగా వుండాలనీ, అనాడే సహకారోద్యమం రాణించగలదని రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నరు శ్రీ బి వెంకటప్పయ్య అన్నారు

అసిఫ్ నగర్‌లోని సహకార శిక్షణాలయ విద్యార్థి సంఘ వార్షిక సమాప్తోత్సవంలో పాల్గొంటూ శ్రీ వెంకటప్పయ్య పై విధంగా ఉద్బోధించారు.

సహకార కార్యకర్తలు, సిబ్బంది గ్రామాలలోని ప్రజల సమస్యలను అవగాహన చేసుకొని, వాటిని పరిష్కరించుటలో సానుభూతి దృక్పథాన్ని అలవరచుకోవాలని ఉద్బోధించారు.

సహకార శాఖ ఇన్‌స్పెక్టర్లుగా సర్వీస్ కమిషన్ ఎంచుకోబడిన వారికి సంవత్సర కాలం శిక్షణయిచ్చే ఉద్దేశ్యంతో యీ విద్యాలయం, మొదట్లో 1954 లో తిరుపతిలో నెలకొల్పబడిందని అదేయిక్కడకు మార్చబడినట్లు విద్యాలయం ప్రధానాధ్యాపకులు శ్రీ కె సూర్యనారాయణగారు ఎరుక పరిచారు. ఇంతవరకు యీ సంస్థలో 899 మంది శిక్షణ పొందినట్లు వారు నివేదించారు.

ఇక్కడ పరిచేసే అధ్యాపకులకు. మా మూలు జీతంగాక ప్రత్యేక అలవెన్సుగా జీతంలో 20 శాతం (5 వంతు) యివ్వడానికిన్ని, అ బర్చులో సగం రిజర్వు భరించటానికిన్నీ అంగీకరించినట్లు గూడా వారు తెలియపరిచారు కాని యీ పథకాన్ని యింకా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయలేదు.

కోఆపరేటివ్ యిన్‌స్పెక్టర్లకు సబ్ రిజిస్ట్రారులకు ఆకర్షణీయమైన జీతాలివ్వాలని విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ సాంబశివరెడ్డి కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ చలపతి నాయుడుగారు యీ జీతాల సమస్య వేతనాల సంఘం పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు

## రాష్ట్రీయ పాలెం సమితి

### 1961-62 బడ్జెట్ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

[illegible] మార్చి [illegible]

[illegible] పంచాయతీ సమితి హాలులో సమావేశంలో 1961-62 బడ్జెటును రు 7 58 180 లకు ఆమోదించారు సమితి అధ్యక్షులు శ్రీ సురేంద్రరెడ్డి సభకధ్యక్షత వహించారు. శ్రీ వి శ్రీనివాసరావు బడ్జెట్‌లోని వివిధ అంశాలను చదివి వినిపించారు

మహిళా, శిశుసంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇది అరవస్థాయి సంఘం.

ఈ క్రింది వారిని యీ సంఘానికి ఎన్నుకొన్నారు శ్రీమతి పెరంబూరు తాయారమ్మ (మరిపాడు), శ్రీమతి పిన్నమ్మ (పిదముప్పారం) శ్రీమతి బుక్కమ్మ (మరిపెడ హరిజన సభ్యురాలు) శ్రీ మతి వేదవల్లి వెంకమ్మ (మరిపెడ). శ్రీ బరిపాటి వెంకయ్య (పెద్దూరం) శ్రీ జమ్ముల శ్రీనివాస రెడ్డి (నరసింగపేట)

సమితి అధ్యక్షుడే స్థాయీ సంఘ [illegible] డుగా ఉంటారు.

ప్రారంభానికిముందు పంచాయతీ పట సానుభూతి తెలియజేయడానికి 2 నిమిషాలు మౌనంగా నిలబడ్డారు.

## మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యాభివృద్ధి

హైదరాబాదు. మార్చి 19

గత సంవత్సరం మహబూబ్‌నగర్ జిల్లాలో 26 ప్రాథమిక పాఠశాలలను మాధ్యమిక స్థాయికి 20 మాధ్యమిక పాఠశాలలను ఉన్నత విద్యాలయాలుగను మార్చారు. జిల్లాలో అదనంగా 166 గురు ఉపాధ్యాయులను నియమించారు.

ఒక్కవత్సర సమితికి తప్ప మిగతా సమితులన్నింటికి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనదుపాయం కలిగించేందుకు ఒక్కొక్క సమితికి రు 1381లు చొప్పున మంజూరు చేశారు ప్రతి సమితిలోను ఐదారు గ్రామములలో విద్యార్థులకు యీ పథకం కల్పిస్తారు గత సంవత్సరంలో జిల్లాలోని ప్రాథమిక విద్యాలయాలలో 7 లక్షల మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నట్లు అంచనా వేయబడింది.

ఆంధ్రప్రదేశ్ సైంటిఫిక్ ఇంజనీరింగ్ మహిళా సమాజ్ చతుర వార్షిక సమావేశం ఆదివారం సాయంత్రం [illegible] విజ్ఞాన సమాజం జరుగుతుంది.

## తెలంగాణా ఐ. ఎన్. టి. యు. సి.

### అధ్యక్షుడ్ని ఎన్నిక వాయిదా

హైదరాబాదు, మార్చి 19

గతరాత్రి ఇక్కడ జరిగిన తెలంగాణా ఐ. ఎన్ టి. యు సి. ప్రతినిధుల సమావేశం అధ్యక్ష ఎన్నిక జరుగకుండానే వాయిదా పడింది తెలంగాణాలోని వివిధప్రాంతాల నుంచి వచ్చిన 70 మంది ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొన్నారు

అధ్యక్షుడ్ని ఎన్నిక ఏతేదీ జరిగేది అడ్‌హాక్ కమిటి నిర్ణయించి ప్రకటిస్తుందట

## కుమారి సౌదామని భరతనాట్య ప్రదర్శన

హైదరాబాదు. మార్చి 19

లలిత కళావిహార్ సహాయకారం మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి అధ్యక్షతన కుమారి సౌదామిని (శ్రీ అన్నాప్రగడ కామేశ్వరరావు కుమార్తె) భరతనాట్య ప్రదర్శనం గత రాత్రి రాంకోటిలోని సరోజినీదేవి హాలులో ఏర్పాటుచేశారు. ఈ ప్రదర్శనానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు పబ్లిక్‌వర్క్స్ శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కుమారి సౌదామినిని యితర కళాకారులను పరిచయం చేశారు అరిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కుమారి సౌదామినిని ముక్తంగా ఉత్తమ కళా ప్రదర్శనగల దనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు ముఖ్యమంత్రి గూడ కుమారి సౌదామినిని అభినందించి, నాట్య బృందంలోని వారందరకు మాలలు సమర్పించారు

ఇంగ్లండ్ యితర ఐరోపా దేశాలలో భరతనాట్య ప్రదర్శన లిచ్చేందుకు త్వరలోనే కుమారి సౌదామిని విదేశాలకు బయలుదేర నున్నది.

## శ్రీరామ నవరాత్రులు

[illegible] హైదరాబాదు, మార్చి 19

ప్రజలలో దైవభక్తిని పెంపొందించేందుకు, రాష్ట్రంలోని దేవాలయాలన్నింటిలోనూ. ఉగాది నుండి శ్రీరామనవమివరకు వార్షోత్సవాలను జరుపవలసిందిగా దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనరు శ్రీ పైడి లక్ష్మయ్య కోరారు.

ఈ సందర్భంలో అన్నిదేవాలయాల్లోను, వేదపఠనం, పురాణ కాలక్షేపం, మతచర్చలు మొదలగు కార్యక్రమాలను ఏర్పాటు చేయవలసిందనికూడా ఆయన కోరారు.

## గడ్డివాముల పరశురామ ప్రీతి

నిడుబ్రోలు, మార్చి 19

ఇద్దటకు 2 మైళ్ళ దూరంలో నున్న కొండముది గ్రామంలో యీ నెల 15 రాత్రి 2 గడ్డి వాములు పరశురామప్రీతి అయినవి నిడుబ్రోలులో నూతనంగా ఏర్పడినఅగ్నిమాపకదళం హాజరు లేకపోయింది గుంటూరు, తెనాలి, వీరాలకు ఫోను చేసినా ఆ సమయంలో సహాయం లభించనందు వలన ఈ వాములు పూర్తిగా దగ్ధమైనట్లు సుమారు 2000 రూపాయలు నష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు. (స్వ వి)

## ఆత్మహత్యకు దారితీసిన అఘాయిత్యం

సికిందరాబాద్, మార్చి 19

కొడుకు స్పృహతప్పి పడిపోగా అయన నిజంగా మరణించాడనుకొని తండ్రి ఆత్మహత్యచేసుకున్న దుస్సంఘటన ఒక్కటి ఇక్కడ జరిగినది.

సెంటల్ రైల్వే వర్క్ షాపులో ఫిట్టర్‌పని చేసే రామా అనేఅయన ఇంటో భార్యతో తగవులాడుతుండగా కొడుకు జోక్యం కలిగించుకొనగా అయన రోకలితో బలంగా కొట్టారు దీనితో స్పృహతప్పి పడిపోయాడు అతనిని రైల్వే వైద్యశాలకు తీసుకుని పోయారు. వైద్యశాలనుండి తలి, కొడుకులు తిరిగి ఇంటికివచ్చేలోగా తండ్రి ఉరిపోసుకున్నాడు.

Printed by K R Pattabhiram BA at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K R Nandagopal LMEE for the Proprietors 'Andhra Bhoomi' Editor: P. Nageshwara Rao.

## విదిషా పట్టణంలో 51 మంది అరెస్టు

భోపాల్. మార్చి 19

ప్రఖ్యాత పురాతన కట్టడమైన విద్యామందిర్ ప్రాంతంలో అమలులో నున్న 144వ సెక్షన్‌ను అతిక్రమించినందుకు నిన్న విదిషా పట్టణంలో 51మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు ఇక్కడికి వార్తలందాయి

వీరిలో అఖిలభారత హిందూమహాసభ కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ నిరంజన్‌వర్మకూడా ఉన్నారు

వివాదస్పందంగా ఉన్న ఈ కట్టడంలో, ప్రతిఏడు రంజాన్‌పండుగ సందర్భంగా మహమ్మదీయులు నమాజ్ చేసుకోవటానికి ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వుకు నిరసనగా, సత్యాగ్రహాన్ని చేపేందుకు ప్రదర్శనలు చేస్తూ ప్రజలు విద్యామందిరానికి వెడుతుండగా పోలీసులు 51మందిని అరెస్టుచేశారు

దుకాణాదారులుకూడా హర్తాళ్ చేశారు

సాయంత్రానికల్లా పట్టణంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడిందని అధికార ప్రకటన వెలువడింది.

## ఉత్తమ తెలుగు సాహిత్యం

### హిందీలోకి అనువదించేందుకు సంఘం ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 19

ఉత్తమ తెలుగు సాహిత్యాన్ని హిందీలోకిఅనువదించేందుకు ఆంధ్ర విశ్వ సాహితి అధ్యక్షుడు శ్రీ పోతుకూచి సాంబశివరావు యీ క్రింది వారితో ఒక సంఘాన్ని నియమించారు

శ్రీ దండమూడిమహీధర్ (విజయవాడ) శ్రీ బాలసౌరిరెడ్డి (మద్రాసు) శ్రీ టి పి. ఆర్. కె సుబ్బారావు (హైదరాబాద్) శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి. హైదరాబాద్, డాక్టరు ఐ పాండురంగారావు (హైదరాబాద్

ఆంధ్ర విశ్వసాహితి కార్యవర్గంలో యీక్రింది సభ్యులుంటారు

శ్రీ బి యల్. యస్ రెడ్డి. హైదరాబాద్. శ్రీ టి వి జె రాఘవాచారి, సికింద్రాబాద్ శ్రీ ఎ పాండురంగారావు, మేడ్చల్.

## విటులకోసం అన్వేషణలో నవ్యరీతులు

సికిందరాబాద్, మార్చి 19

పురుషుని వేషంలో తిరుగుతూ యువకులను అవినీతి చర్యలకు ప్రోత్సహిస్తున్న, మక్‌బూల్ బేగమ్ అనే 18 సంవత్సరాల యువతిని గోపాలపురం పోలీసు సబ్ ఇన్స్పెక్టరు శ్రీ యశ్వంతరావు [illegible] పోలీసుల బారినుండి తప్పుకోటానికి ఈ యువతి చొక్కా, పైజామా దరించి యువకునివేషం వేసినట్టు తెలుస్తున్నది.

# క్రీడాభూమి

## క్విలన్ ఫుట్‌బాల్ పోటీలో మద్రాసుజట్టు విజయం

### అస్కర్‌అలికి ఉత్తమ క్రీడాకార్ కప్పు

క్విలన్, మార్చి 19

ఇక్కడ జరుగుతున్న ఉన్ని స్మారక తృతీయ ఫుట్‌బాల్ టోర్నమెంట్సు ఫైనల్సులో మద్రాసు రెజిమెంటల్ కేంద్రం (వెలింగ్‌టన్) హైదరాబాదు సెంట్రల్ పోలీసు జట్టును ఒక గోలు తేడాతో ఓడించింది

మద్రాసు జట్టు రెండు గోల్సు చేయివాగా, హైదరాబాదుజట్టుఒకేఒక గోలుచేయగల్గింది

మొదటి అర్ధభాగంలో 29 నిముషాలు ఆటజరిగిన పిమ్మట హైదరాబాదు బెట్ సైడ్‌లెఫ్ట్ క్రీడాకారుడు అన్సారీ ఒకే ఒకగోలు చేయగల్గాడు కాని రెండవ అర్ధభాగం ఆట ప్రారంభమైన 8 నిముషాలకే మద్రాసు రైట్‌బాక్ క్రీడాకారుడు సదాశివన్ ఒక పెనాల్టీకిక్ కొట్టి గోలుచేయగల్గాడు అప్పటికి ఆట చెరిసమంగా నడిచినటయింది తత్పశ్చాత్ మూడు నిముషాలకే మద్రాస్ బెట్‌సైడ్ క్రీడాకారుడు ముకుందన్ (జూనియర్) తమ జట్టుకు విజయాన్ని సాధించిన రెండవ గోల్ చేయగల్గాడు.

ఉత్తమ ఫుట్‌బాల్ క్రీడాకారుడుగా, యీ పోటీలలో నిర్ణయమైన హైదరాబాదు ఆటగాడు అస్కర్ అలికి ప్రత్యేకంగా కప్పును యిచ్చారు.

## ఇండోనీషియా వైమానిక దళంపై భారత జట్టు గెలుపు

### ఫుట్‌బాల్ ఆటలో

న్యూఢిల్లీ మార్చి 19

ఇండోనీషియా వైమానిక దళం జట్టుల భారత వైమానిక దళం జట్టుకు ఇక్కడ జరిగిన ఫుట్‌బాల్ పోటీలో భారతజట్టు రెండు గోల్సు తేడాతో గెలిచింది.

భారత జట్టు మూడు గోల్సు చేయగా ఇండోనీషియా జట్టు ఒక ఒక గోల్ చేయగల్గింది

[illegible] ఆటలు, యిటూ చెరి 45 నిమిషాలు, మొత్తం 90 నిమిషాలు ఆటసాగింది. తొలి అర్ధభాగంలోనే భారత జట్టు రెండు గోల్సు చేసింది ఇండోనీషియా జట్టు అవ్యక్తిక ఒక్క గోలు కూడా చేయలేక పోయింది రెండవ అర్ధభాగంలో, కొద్ది నిమిషాలు తప్ప, మిగతా ఆట సమయం అంతనూ అత్యంత నైపుణ్యంతో భారత జట్టు ఆట సాగించింది

ఇండోనేషియా జట్టు గోల్‌కీపర్ మంచి నేర్పరి కాబటి రెండు గోల్సు తేడాతోనే భారత జట్టు గెలువ గలిగింది అదే మరో గోల్‌కీపర్ అయి వున్నట్లయితే, ఇంకెంతో తేడాతో, భారత జట్టు మరింత మన విజయాన్ని సాధించి ఉండెడిది ఒక సమయంలో ఐదు నిముషాల ఆటలోనే మూడుసార్లు ఇండోనేషియా గోల్‌కీపర్ చాక చక్యాన్ని భారత్ క్రీడా కారులు పరీక్షించ గల్గారు

ఆట రెండవ అర్ధభాగంలో ఇరు పక్షాలు చెరొక గోలు చేయ గలాయి ఈ విధంగా 3 : 1 గోల్సుతో భారత వైమానిక దళం జట్టు గెలిచింది.

## బొంబాయి గోల్డుకప్ హాకీ టోర్నమెంట్సు

బొంబాయి మార్చి 19

బొంబాయి గోల్డుకప్ హాకీ టోర్నమెంట్సు హాకీఫైనల్ రౌండ్ ఆటలో సైనిక పంజాబ్ క్రీడాకారులను, బెలాం మరాటా సెనికులజట్టు 2 గోల్సు చేసి ఓడించింది

మరో రౌండ్‌లో స్వదేశీ స్పోర్ట్సు క్లబ్ జట్టుకు గోవన్ స్పోర్ట్సు బృందం మధ్య జరిగిన ఆటలో ఏ పక్షమూ గోలుచేయలేక పోవటంవల్ల ఆట 'డ్రా' అయింది. దీని తిరిగి 20 తేదీ ఆడుతారు.

## సగరపాలకులకు నల్లకుంట ప్రజల విజ్ఞప్తి

—:(o):—

### స్టార్చ్ ఫ్యాక్టరీ మురుగు వాసన దుర్భరంగా ఉన్నదని వివరణ

హైదరాబాదు, మార్చి 19

హైదరాబాదు స్టార్చ్ ఫ్యాక్టరీ మురుగువాసన దుర్భరంగా ఉందనీ ఆవాసన అనేక జబ్బులకు కారణభూత మౌతున్నదనీ కాబట్టి ఆ మురుగు వాసన రాకుండా సైఫన్ కాల్వగుండా ఆమురుగునీటిని ప్రవహింప జేయాలనీ కోరుతూ 50 మంది నల్లకుంట ప్రజలు మున్సిపల్ కమిషనర్‌కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

ఈ విషయమై లోగడ అనేక పర్యాయాలు విన్నవించుకున్నామనీ, కార్పొరేషన్ అధికారులు, కౌన్సిలర్లు గూడ ఒక టికి రెండు సార్లు ఆ ప్రాంతాన్ని సందర్శించారేగాని యింతవరకు యేలాంటి చర్య తీసుకోనందుకు వారు తమ అసంతృప్తిని తెలిపారు.

ఈ సారైన మేయరు, కార్పొరేషన్ సభ్యులు యీ ప్రాంతం విషయమై తగు శ్రద్ధ వహించి, ఆ నారోగ్య వాతావరణం నుండి నల్లకుంట ప్రజలను రక్షించాలని వారా వినతి పత్రంలో కోరారు

## ఇందూలాల్ యాజ్ఞిక్ నిరశన వ్రత విరమణ

అహ్మదాబాద్, మార్చు 19

నగరంలోలౌడ్‌స్పీకర్లు వాడకంపై విధించిన నిషేధాజ్ఞలకు నిరసనగా గత 8 తేదిన నిరశన వ్రతం ప్రారంభించిన మహాగుజరాత్ జనతా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ నేడు దీక్ష విరమించారు.

నగర పాలకసంఘం ఎన్నికలలో పాల్గొనే తన సహచరులకు తోడ్పడేందుకే తాని దీక్ష విరమణ జేసినట్లు వారు ఒకప్రకటన గావించారు

# హిందీ వ్యాప్తివల్ల త్రివిధ ప్రయోజనాలు

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి చవాన్ వివరణ

బొంబాయి, మార్చి 19

హిందీ ప్రచారం వల్ల ప్రజలలో విద్యావ్యాప్తి జరగడం, జాతీయ ఐక్యత బలపడడం జరుగుతుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడిక్కడ అన్నారు.

బొంబాయి రాష్ట్ర భాషా ప్రచార సభ 22 వ వార్షిక సభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు భౌగోళికంగా దేశంలో కొన్ని విభాగాలున్నా వివిధ ప్రాంతాల మధ్య అనాదికాలంనుంచి దృఢమైన సాంస్కృతిక సమైక్యత నెలకొనే ఉన్నదని ఆయన వివరించారు. విదేశ పాలనా కాలంలో మతం, కులం భాష, రాష్ట్రం అన్న అనేక ప్రాతిపదికలపై విభజన జరిగిందనీ, కాని మనలోని నిజమైన సమైక్యత స్వాతంత్ర్య పోరాట కాలంలో వెలుగుకు వచ్చిందనీ ఆయన అన్నారు స్వాతంత్ర్య సిద్ధి అనంతరం కూడా సంకుచితత్వం, స్వార్థం మొదలైన శక్తులవల్ల కొన్ని ప్రాంతాలలో విచ్ఛిన్నకర పోకడలు కన్పిస్తున్నాయనీ, జాతీయ సమైక్యతను మనం కాపాడుకొనని పక్షంలో మన స్వాతంత్ర్యానికి ముప్పు వాటిల్లగలదనీ ఆయన అన్నారు. జనబాహుళ్యంలో విద్యా వ్యాప్తిని సాధించడానికి, జాతీయ సమైక్యతను పెంపొందించడానికి హిందీ భాష చాలా తోడ్పడ గలదని ఆయన అన్నారు.

### విద్యార్థుల లక్ష్యం

విద్యార్థులు ఉన్నత విద్యార్జనను తమ లక్ష్యంగా ఉంచుకొనాలనీ, దీని వల్ల వారు సంఘానికి, దేశానికి ప్రయోజనం కలిగించగలరనీ ఆయన వివరించారు

హిందీ వ్యాప్తి సమస్య ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నదనీ జాతీయ భాషగా హిందీకిసిద్ధించిన ప్రతిపత్తికి అన్నింటా దాని ని విరూపొందించే గురుతర భాధ్యత హిందీ రచయితలపైనా సాహిత్య వేత్తలపైనా ఉన్నదనీ ఆయన వివరించారు. ఇతర భాషలవారు సులువుగా హిందీని నేర్చుకొనడానికి అవసరమైన మార్పులు చేయడం. వివిధ భాషలలోఉన్న ఉత్తమసాహిత్యాన్ని హిందీలోకి అనువదించడం అవసరమని ఆయన అన్నారు. మహారాష్ట్ర నాయకులు, ప్రజలత్వం. ప్రజలు హిందీపట్ల చూపుతున్న శ్రద్ధను ఆయన వివరించారు.

ప్రథమంలో రాష్ట్రభాషా ప్రచార సభ అధ్యక్షుడు, శాసనసభ స్పీకరు అయిన శ్రీశిలం ముఖ్యమంత్రికి స్వాగతంచెప్పి మొదలో కీర్తిశేషులు జమ్నాలాల్‌బజాజ్ వంటి ప్రముఖుల కృషి ఫలితంగా ఏర్పడిన ఈ సభ వల్ల ప్రస్తుతం 31/2 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారని అన్నారు.

## టాగోరు ప్రదర్శనానికి అమెరికా కాంగ్రెస్ లైబ్రరీ సన్నాహము

వాషింగ్టన్, మార్చి 19

కవి వేదాంతి అయిన రవీంద్రనాథ్ టాగోరు రచనలో అద్భుతమయిన వాటిలో కొన్నిటిని ఎన్నికచేసి ఇక్కడ కాంగ్రెస్ లైబ్రరీలో రెండు నెలలు ప్రదర్శిస్తారు.

ఇది ఏప్రిల్ 1 వ తేదినుంచి మే 31 తేదివరకు జరుగుతుందని లైబ్రరీ ఓరియంటేలియా డివిజన్ ప్రధానాధికారి డాక్టర్ హెరిటీ ఐ డోల్‌మన్ ప్రకటిస్తూ, ఈ మహాకవి శతవార్షిక జయంతి ఉత్సవాల సందర్భంగా ఇది ఏర్పాటు చేయబడుతున్నదన్నారు.

ప్రదర్శనంలో అమెరికాలో అచ్చయినవాటిలో కనీసం 20 వాల్యూములు యూరపేలోను ఇండియాలోను అచ్చుఅయినవాటిలో మరికొన్ని ఉంటాయనీ, అయన బెంగాలీలో రచించిన కొన్ని వాల్యూములుకూడా ఉంటాయనీ డోల్‌మన్ అన్నారు.

టాగోరు రచించిన 'తపోవన్' అనే పద్య గ్రంథం తాలూకు అసలు వ్రాతప్రతిని కూడా ప్రదర్శనంలో పెడతారు.

టాగోరు బెంగాలీలోను, ఇంగ్లీషులోను రచించిన అన్ని పుస్తకాలు కూడా కాంగ్రెసు లైబ్రరీలో శాశ్వతంగా ఉండే గ్రంథాలలో ఉన్నాయనీ డాక్టర్ డోల్మన్ అన్నారు.

## భారతరాజధానిలో కూచిపూడి నాట్య ప్రదర్శనం

### ఐక్యరాజ్య ఆర్థిక సంఘ ప్రతినిధుల సమక్షంలో

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ. మార్చి 19

ఐక్యరాజ్య సమితియొక్క దూర ప్రాచ్య ఆసియా దేశాల ఆర్థిక సంఘ ప్రతినిధుల మహాసభల సందర్భంలో భారత ప్రభుత్వం. శ్రీమతి ఇంద్రాణి రెహమాన్, నాట్యాచార్య కోరాడ బృందంవారిచే కూచిపూడి నాట్యప్రదర్శనలు ఏర్పాటు చేసింగి. ఈ మహాసభలకు 24 దేశాలప్రతినిధులు హాజరైనారు.

ఈ నాటక ప్రదర్శనలకు విరంతా హాజరై కూచిపూడి నాట్య విశిష్టతను కొనియాడారు. శ్రీ బి గోపాలరెడ్డి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ నిత్యానంద కనుంగో మున్నగు మంత్రులు అనేకమంది పార్లమెంటు సభ్యులు విదేశ రాయబారులు యీ ప్రదర్శనలను తిలకించారు.

కోరాడ దశావతార నృత్యం, శ్రీమతి ఇంద్రాణి రెహమాన్ భామాకలాపం నృత్యం ప్రేక్షకులను ఆకర్షించాయి కోరాడ మహిషాసుర పాత్ర, ప్రహ్లాదచరిత్రమును కూచిపూడి యక్షగానము చక్కగా ఉన్నాయి. హిరణ్యకశిపుడుగా శ్రీ కోరాడ, నరసింహుడుగా రాయ్, ప్రహ్లాదుడుగా శ్రీ దేవప్రసాద్ దాస్, లీలావతిగా శ్రీమతి ఇంద్రాణి చక్కగా ప్రదర్శించారు.

శ్రీ వి. సి. లోకయ్య గానము, శ్రీ ఆర్. రాజగోపాలన్ మృదంగము, శ్రీ చండా కంజిరా, శ్రీ సీతారామన్ ఫ్లూటు నాట్యానికి వన్నె తెచ్చాయి.

జవ్వారి సోదరిమణుల మణిపురి నృత్యము. రాణి కర్లకథక్ నృత్యము ప్రేక్షకుల మన్ననల నందాయి.

## గోవా సమస్యపై హారిమన్ ప్రకటన

—:(o):—

### శ్రీ భూపేష్‌గుప్త విమర్శ

మధుర, మార్చి 19

గోవా సమస్యపై నిన్న ఢిల్లీలో అమెరికా అధ్యక్షుడు కెన్నెడీప్రత్యేక రాయబారి అవరల్ హారిమన్ వెల్లడించిన అభిప్రాయం దురుద్దేశకంగా ఉన్నదని లోక్‌సభలోని కమ్యూనిస్టుపక్ష సభ్యుడు శ్రీ భూపేషగుప్త నేడు విమర్శించారు. గోవా స్వయం నిర్ణయాధికారం విషయమై ఆయన చేసిన వ్యాఖ్యానం భారత ప్రజలకే అవమానకరంగా ఉన్నదనీ, భారత దేశంలో అంతర్భాగమైన గోవాను తిరిగి భారతదేశంలో విలీనంచెయ్యడంతప్ప, గోవా ప్రజల స్వయంనిర్ణయాధికారంఅన్న ప్రశ్నకేలేదనీ శ్రీ గుప్త అన్నారు ఈ విషయంలో హారిమన్ తన అభిప్రాయాలను నూటిగా వెల్లడించాలనికూడాఆయన కోరారు. సానిక కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ గుప్తపై విధంగా అన్నారు.

## పురపాలక సంఘ ఉపాధ్యాయుల మహాసభ

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, మార్చి 19

ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ ఉపాధ్యాయుల మహాసభకు, ప్రాంతీయ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. ఆదినారాయణ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

సుమారు 150 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొన్నారు.

పశ్చిమ కృష్ణా ప్రాంత విద్యాశాఖాధికారిణి శ్రీమతి ఎస్ సీతారామమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కె అచ్చమాంబ సదస్సుకు అధ్యక్షత వహించారు.

అహ్వాన సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ యస్ కోటేశ్వరరావు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ శంకర కృష్ణమూర్తి, నివేదికను చదివారు.

ఈ సదస్సు విజయాన్ని కాంక్షిస్తూ భారత ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. రాధాకృష్ణ, కేంద్ర మంత్రులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ కె. సి. రెడ్డి, కేరళ బొంబాయి, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్ర ముఖ్య మంత్రి. శ్రీ డి. సంజీవయ్య, మంత్రులు శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, పి.వి. రాజు, శ్రీ కె. చంద్రమౌళి, లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్, శాసన మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు మొదలగువారు సందేశాలు పంపారు.

పురపాలక సంఘాల పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలను గూర్చి శ్రీ బ్రహ్మానంద శాస్త్రి శ్రీ వి. వెంకటేశ్వరులు, శ్రీ కోటేశ్వరులు, శ్రీ కోటేశ్వర శర్మ మొదలగువారు ప్రసంగించారు.

## కెనడా పైఖరిపట్ల ఎరక్‌లో విస్మయం

### ఆస్ట్రేలియా ప్రధానులతో చేతులు కలిపారని కినుక

లండన్, మార్చి 19

కెనడా ప్రధాని జాన్ డిఫెన్‌బేకర్ దక్షిణాఫ్రికా విషయంలో ఆస్ట్రేలియా కామన్వెల్తుప్రధానులతో చేతులు కలిపారనీ, కెనడాలోని [illegible] ప్రతినిధి [illegible] కేంగ మంత్రి ఎరక్‌లో నేడిక్కడ విమర్శించారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొని స్వదేశానికి తిరిగి వెళ్ళే సందర్భంలో ఆయన విమానాశ్రయంలో విలేఖరులతో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు. కెనడాలో డిఫెన్ బేకర్‌కు ప్రజాదరణ తగ్గిపోతున్నదనీ, రాజకీయ లబ్ధులతోనే ఆయన దక్షిణాఫ్రికా వ్యతిరేక ధోరణిని అవలంభించారని తన అభిప్రాయమనీతో అన్నారు.

కామన్వెల్తు నుంచి దక్షిణాఫ్రికాను బర్తరఫ్ చేయించాలన్న దృఢ నిశ్చయంతోనే ఆస్ట్రేలియా కెనడా దేశాలు సమావేశానికి వచ్చాయనీ,

162/2సి-160/2సి బైపు

PHILIPS

బ్యాటరీ ఛార్జెస్

ఎమ్‌సన్ ఇంజనీరింగ్ కార్పొరేషన్
142, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్,
ఫోన్: 6232.

☆ ఛాంపియన్స్ ☆

పెన్నుల

ఉచిత బహుమతి స్కీము

20-3-1961 వరకు పొడిగించ బడినది

మొదటి బహుమతి: మోటార్ సైకిల్ (రాయల్ ఎన్‌ఫీల్డ్)

అవకాశాన్ని జారవిడువకండి

26-3-61 లేదీన లేడీహైదరీ క్లబ్‌లో (ఖిల్‌బాగ్)

"డ్రా" జరుగుతుంది.

కన్సెషన్ రేటు: పెన్నుకు రు. 1.50, 1.75, 2.00, 2.50, 3.00
పెన్ను పెన్సిల్ సెటుకు రు. 4-50

ప్రతి ఒక్క పెన్నుతో: ఒక క్యాలెండరు ఉచితం
ఒక పొంటెన్ పెన్ను పాలీ ఉచితం
ఒక బహుమతి కూపను ఉచితం

★ ప్రతిచోట అమ్మబడును ★

కుట్టుమిషన్లు, సైకిలు మొదలైన 251 బహుమతులు
ఈ బహుమతి స్కీము ద్వారా ఇవ్వబడును

తయారు చేయువారు:

గుజరాత్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్,
బొంబాయి

ఏజంటు: జె. పి. గుప్త అండ్ కో, హైదరాబాద్ 1